# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 22 - జూన్ - 2026 : పేజీలు 8


## కేసీఎల్-3 ఎన్టీఆర్ ట్రోఫీ విజేత కనేకల్లు ఆర్డిటి జట్టు

### గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం జూన్ 21 మనం న్యూస్ :** గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సాహించేందుకు కాలవ క్రికెట్ లీగ్ (కేసీఎల్) పోటీలు దోహదపడతాయని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాయదుర్గం ప్రిన్స్ 11,

మిగతా 2లో

## ప్రతి ఒక్కరూ యోగా చేయాలి

- అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని యోగాని నిత్యం కొనసాగించాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- యోగాలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 21 మనంన్యూస్ :** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అనంతపురం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం ఉదయం యోగాంధ్ర – 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, తాడిపత్రి మార్కెట్ యార్డు చైర్మన్ భూమా నాగరాగిని, తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందంర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సుమారుగా 4,000 లొకేషన్ లలో 5 లక్షల మంది వరకు పాల్గొంటు న్నారన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోతనతోపాటు అర్బన్ ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారన్నారు. గత నెల రోజుల నుంచి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగాంధ్రపై పలు కాంపిటీషన్లను చేయడం జరిగిందని, అందులో గెలుపొందిన సుమారు 50 మందికి మెమెంటోలు ఇవ్వడం

మిగతా 2లో

## అవినీతి స్త్రైల్ మళ్లీ ట్రయల్...!





**అనంతపురం, జూన్ 21 మనంన్యూస్:** గతమంతావివాదం విమర్శలే. అవినీతికి హద్దు పద్దు లేదు. గుంటకాడ నక్కల కాసుకు కూర్చొని ఎప్పుడెప్పుడు దొరుకుతుంది ఆ ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ సీటు అన్నట్లుగా అక్కడక్కడే తచ్చాడుతూఉంటాడట ఆ స్త్రైల్. ప్రస్తుతం అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్ 2 సీటు ఖాళీగా ఉండడం తో తనదైన రీతిలో పైరవీలు ప్రారంభించాడని తెలుస్తుంది. అమ్మ అయ్యా ఇక నా పదోన్నతికి ఎనిమిది నెలలే గడువు, మరో అవకాశం ఇవ్వండి చక్కగా చేసుకుంటానంటూ పెద్దలతో పైరవీలు చేసి ఉన్నతాధికారులను పాలకులను ఒప్పించే పనిలో పడ్డాడట ఆ స్త్రైల్ . సమయం దొరికిందంటే చాలు డి ఆర్, డిఏజిస్థాయి వరకు కూడా పలువురితో ఆ ఉన్నత అధికారులను ఒప్పించేలా ఓ అవకాశం ఇస్తే పోలా అన్నట్లుగా సహకరించండనీ విన్నపాలు చేస్తున్నాడనీ తెలుస్తుంది.

**గతమంతా అవినీతే, లెక్కకు మించి అక్రమ రిజిస్ట్రేషన్లు....** వంకలు, వాగులు, ప్రభుత్వ భూములు, దేవాదాయ భూములు, కోర్టు తగాదాల్లో ఉన్న భూములు, ప్రభుత్వ నిబంధన మేరకు చేయకూడని ఏ భూములైనా సరే ఈ సారు చేయాలనుకుంటే ఇట్టే చేసేస్తాడు. ఇలా ఒకటేంటి రిజిస్ట్రేషన్ చేయకూడని ఇరిగేషన్, ఫారెస్ట్, చుక్కల్లో ( చిక్కుల్లో) ఉన్న ప్రభుత్వ భూములను సైతం అలా అలా చాలానే రిజిస్ట్రేషన్ చేసేశాడు. ఆ సీనియర్. ఇలా ఎన్ని తప్పులు చేసిన కొన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఆయనకున్న సత్సంబంధాల కారణంగా ఆ తప్పులు అన్నిటినీ పై అధికారులు, రాజకీయ నేతలు పైన, రెవెన్యూ అధికారులపైన నెట్టేస్తూ ఆ అవినీతి నుండిజారుకోవడంలో ఆ సీనియర్ సిద్ధహస్తుడు అని తెలిసింది. **ఆ సీనియర్ చేసిన అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లు మచ్చుకు కొన్నింటిని ఇలా వెలుగులోకి...** అనంత నగరంలోని మూడవ డివిజన్ 18 వవార్డు,టీఎస్ నెంబర్ 87-3ఎ, 4ఎ, 88-2బీ, అసెస్మెంట్ నెంబర్ 1001059059 కు సంబంధించి ఏ రికార్డు తీసుకున్న

మిగతా 2లో

- అర్బన్, రూరల్ లో బర్త్ కోసం పెద్దలతో పైరవీలు
- 8 నెలలే గడువు సర్దుకునేందుకు సహకరించండంటూ విన్నపాలు
- ఇస్తే చాలు ఏవైనా చేసేస్తాడంటూ ఆరోపణ
- తెచ్చి పెట్టుకున్నావా అంతే సంగతంటున్న కార్యాలయ వర్గాలు

## ఆంధ్ర దాటుతున్న రేషన్ బియ్యం



- పుట్టగొడుగుల్లా రేషన్ బియ్యం దళారులు
- గుడ్డి గుర్రంలా సివిల్ సప్లై అధికారులు
- మత్తు వదలని మండల తహశీల్దార్

**ఆత్మకూరు జూన్ 21 మనంన్యూస్ :** మండల తాసిల్దార్ నిర్లక్ష్యం సివిల్ సప్లై శాఖ అలసత్వం కారణంగా పేదలకు అందించే రేషన్ బియ్యం దళారీలు ద్వారా ఆంధ్ర సరిహద్దులు దాటి కర్ణాటక వెళ్తున్నట్లు విశ్వసనీయ సమాచారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కడుపు నింపడానికి రేషన్ దుకాణాల ద్వారా బియ్యాన్ని పంపిణీ చేస్తుంది ఈ నేపథ్యంతోనే ఆత్మకూరు మండలంలో 34 రేషన్ దుకాణాలను ఏర్పాటు చేశారు వీటి ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు అయితే రేషన్ బియ్యం సేకరణకు మండలంలో దళారీ వ్యవస్థ ఓ మాఫియాగా తయారైంది గ్రామాలలోని లబ్ధిదారులతో కేజీ 20 రూపాయలతో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు వీటిని రాత్రి సమయాల్లో ఆటోల ద్వారా స్టాక్ పాయింట్గా పెట్టుకున్న ఓ గ్రామానికి తరలిస్తారు మండలంలోని దళారీలకు ప్రతినిధిగా ఒకరు ఉంటారు సమకూర్చిన వందల క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బొలెరోల ద్వారా రాత్రి సమయాల్లో పేరూరు మీదుగా సమీప రాష్ట్ర కర్ణాటక ప్రాంతాలకు ఎతెచ్చుగా రవాణా చేస్తున్నట్లు వదంతులు ఉన్నాయి కర్ణాటక ప్రాంతంలో రేషన్ బియ్యంను అధిక ధరల కు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు చర్యలు తీసుకునే అధికారులు లేక రేషన్ బియ్యం అక్రమ వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా మారి వ్యాపారం

మిగతా 2లో

## శుద్ధ జలం..శుద్ధ అబద్ధం

బ్రాండ్లు మాయ అక్షరాల గారడి ➦ శుద్ధ జలం పేరుతో రూ. కోట్ల వ్యాపారం ➦ పేర్లు మార్చి జనాన్ని ఏ మార్చి..



**బత్తలపల్లి,మార్చి 21 మనం న్యూస్:** నీరు ప్రాణదారం అది స్వేచ్ఛంగా లేకపోతే రోగాలు తెచ్చుకున్నట్లే ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు డబ్బులు వేచించి మరీ క్యాన్లు నీరు, ప్యాకెట్లు, వాటర్ బాటిల్లు కొనుగోలు చేసి నీరు తాగుతున్నారు నిజంగా శుద్ధి చేసిన నీరేనా అంటే కచ్చితంగా అవునని చెప్పలేని పరిస్థితి ఉమ్మడి జిల్లాలో నెలకొంది. నిబంధనలు పాటించకుండా ఇష్టరాజ్యంగాపుట్టుకొస్తున్న వాటర్ప్లాంట్బ్రాండెడ్ కంపెనీల పేర్లను పోలిఉన్నట్లు అక్షరాలుమార్చివిక్రయిస్తున్న నకిలీ వాటర్బాటిల్లతోప్రజలుఆరోగ్యం గాల్లో దీపంగా మారింది.

**పేర్లు మార్చి అడ్డుగోలుగా విక్రయాలు...** ప్రజలకు బ్రాండెడ్ వాటర్ బాటిల్లపై ఉన్న నమ్మకాన్ని కొందరు వ్యాపారులు క్యాష్ చేసుకుంటున్నారు ప్రముఖ బ్రాండెడ్ లో పేర్లతో ఒకటి రెండు అక్షరాలు

మిగతా 2లో



# శుద్ధ జలం..శుద్ధ అబద్ధం

మార్చి నకిలీ నీటిని మార్కెట్లోకి వదులుతున్నారు వినియోగదారులు ఆ పేరును చూసి అసలైన బ్రాండ్ అని భ్రమపడి కొనుగోలు చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో నీటి వ్యాపారం కోట్లల్లో జరుగుతుంది. దీన్ని సొమ్ము చేసుకోవడానికి శుద్ధ జలం పేరుతో శుద్ధ అబద్ధం గా ఏవేవో బ్రాండ్లో అంటగడుతున్నారు అందులో ఏవి అసలైనవో ఏది నకిలీదో సామాన్యులు గుర్తించలేని విధంగా ప్యాకింగ్ ఉండడం గమనార్హం.

**లెక్కలేనన్ని ఆర్వో ప్లాంట్లు...** జిల్లా పరిధిలో ఆరో ప్లాంట్లు లెక్కలేనని నడుస్తున్నాయి.ప్రధాన నగరాలైన హిందూపురం, ధర్మవరం, కదిరి, మడకశిర మున్సిపల్ పరిధిలో వీధికి నాలుగు చొప్పున లెక్కలేనన్ని ఆర్వో ప్లాంట్లు ఉన్నాయి. ప్రధానంగా జిల్లా కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయం కావడం ఇక్కడికి నిత్యం సత్యసాయి భక్తులు వేలాదిమంది వస్తూ పోతుంటారు ఇక్కడ కూడా నకిలీ బ్రాండ్లతో ఉన్న నీటి సీసాలనే విక్రయిస్తున్నారు. అరికట్టాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పడి వారి విధులను పక్కదారి పట్టిస్తున్నారు.

**లైసెన్సులు లేవు.. నిబంధనలు గాలికి..?** నిబంధనల ప్రకారం వాటర్ బాటిల్ ప్యాక్ చేసే పరిశ్రమంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిధిలోకి వస్తాయి 20 లీటర్ల క్యాన్లు ద్వారా నీటిని సరఫరా చేసే ఆర్వో ప్లాంట్లు మున్సిపల్ ఏరియాలో అధికారుల పరిధిలో ఉంటాయి. ఈ కేంద్రాలలోకచ్చితంగాసొంతంగా ల్యాబ్లునిర్వహించాలి.పరిశుభ్రత పాటిం చాలి కానీ చాలాచోట్ల ఈనిబంధనలు అమలు కావడం లేదు. నిర్వహణ సరిగా లేని కారణంగాచాలాచోట్లప్లాంట్లను అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు.

**బ్రాండ్లన్నీ మాయ...** ఒక్కో ఆర్వో ప్లాంట్ నిర్వాకుడు మూడు నాలుగు పేర్లు పెట్టుకుని వాటిని బ్రాండ్లుగా మార్చి వినియోగదారులను ఏమారుస్తున్నారు. నకిలీ స్టిక్కర్లను పట్టణాల నుంచి తెప్పించుకొని నీటి సీసాలకు వాటిని అతికించి మార్కెట్లోకి వదిలి సొమ్ము చేసుకుంటున్నారు వీటితో జిల్లాలో రూ. కోట్ల వ్యాపారం నడుస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

కనిపించని సంబంధిత శాఖ అధికారులు...శుద్ధి జలం పేరుతో విచ్చలవిడిగా తాగునీరువ్యాపారంమూడుపువ్వులుఆరుకాయలుగా విరుజిల్లుతుంది. బ్రాండ్లు మాయతోఅక్షరాలనుగారెలుచేస్తూజనానికినకిలీబ్రాండ్లను విక్రయిస్తున్న వారిపై చర్యలుతీసుకోవాల్సిన ఫుడ్సేఫ్టీఅధికారులుకనిపించకపోవడంతో వారిపైప్రజలు వారిపైమండిపడుతున్నారు.నకిలీనిఅరికట్టాల్సినఅధికారులే తనిఖీలుచేయకుండాప్రోత్సహించడంఏమిటనిప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబ ం ధిత శాఖ అధికారులు అందరూ వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఆంధ్ర దాటుతున్న రేషన్ బియ్యం

మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుంది ఇంత జరుగుతున్నా మండల సివిల్ సప్లై శాఖ మండల మేజిస్ట్రేట్ తెలియకపోవడం అధికారులు గుడ్డి గుర్రాలు గా మారడం శోచనీయంగా ఉంది కనీసం నామమాత్రపు చర్యలు కూడా సంబంధిత అధికారులు చేపట్టలేదు విషయంపై సంప్రదిస్తే మా దృష్టికి రాలేదు సమాచారం వస్తే చర్యలు తీసుకుంటాం అనే చేతులెత్తేస్తున్నారు దీంతో రేషన్ దళారీ మాఫియా కు అడ్డే లేకుండా పోయింది వ్యాపారులు సంబంధిత అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నారన్న ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి దీన్ని బట్టి చూస్తే రేషన్ అక్రమ వ్యాపారం మండలంలో ఏ స్థాయిలోజరుగుతుందో అర్థమవుతుంది జిల్లా అధికారులు స్పందించి రేషన్ బియ్యం అక్రమ తరలింపుకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది

# అవినీతి స్మైల్ మళ్లీ ట్రయల్...!




అది పక్క ప్రభుత్వ వంక పోరు ఇరిగేషన్ స్థలం. ఎలాంటి నివాస పట్టాలు కూడా జారీ చేయకూడదు అని నిబంధన ఉంది. అయితే అప్పటి ప్రజా ప్రతినిధి హయాంలో తహసిల్దార్ గా అన్వర్ హుస్సేన్ ఉన్న సమయంలో ఆనేత మాటలు విని కళ్ళు మూసుకొని మరి ఆ తహసిల్దార్ నివేశం ఉన్నట్లుగా ఇంటి పట్టాలు ఇచ్చేసాడు. ఈ విషయంపై నగరానికి చెందిన ఓ ప్రముఖ వ్యక్తి ఆధారాలతో పాటు అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని పోగా విచారణకు ఆదేశించి ఆ పట్టాలను అప్పట్లోనే రద్దు చేయడమే కాకుండా ఆ తహసిల్దార్ ను సస్పెండ్ కూడా చేశాడు. ఇక్కడే ఈ కథనానికి చెందిన అసలు మతలబ్ దాగి ఉంది. రద్దు అయిన ఆ నివేశిత పట్టాలని రిజిస్రేషన్ చేశాడు మన అవినీతి “స్మాయిల్. ఇక్కడ మరో విశేషమేమిటంటే రద్దు అయిన ఆ ఇంటి పట్టాలకు రిజిస్ట్రేషన్ చేసిన కారణంగా రిజిస్ట్రేషన్ పత్రాలను కొందరు బ్యాంకుల్లో పెట్టుకొని రుణాలు కూడా పొందడం మరో విశేషం.

**జనవరి నెలలో 2026 ఇన్చార్జిగా వంక పోరంబోకులు రిజిస్ట్రేషన్లు....** సీనియర్ అసిస్టెంట్ అయిన ఈ స్మైల్ , పెద్ద మొత్తంలో డబ్బులు కావలసినప్పుడల్లా పైరవీలు జరిపి అలా అలా ఇన్చార్జి సీట్లో కూర్చుంటాడట. అలా కూర్చుని చేసినవే 2026 జనవరిలో వంక పోరంబోకులకు రిజిస్ట్రేషన్. ఇదిగో వాటి సర్వే నెంబరు తేదీల వారిగా సర్వేనెంబర్ 138 -21-1-2026, సర్వే నెంబర్ 113/ 2 - 28-1- 2026 లో వంక పోరంబోకు భూములకు రిజిస్ట్రేషన్ చేశాడా లేదా అన్నది పై తేదీలలోని ఆ సర్వే నంబర్లను పరిశీలిస్తే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే తెప్పలు తెప్పలుగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిఆవిభాగాన్ని అవినీతిమయం చేయడమే కాకుండాపై అధికారులకు కూడా చాలా చెడ్డ పేరు తెచ్చి పెట్టాడని తెలిసింది. మరింత సమాచారంతో ఈ అధికారి యొక్క మరిన్ని అక్రమ రిజిస్ట్రేషన్ల ను వెలుగులోకి తెచ్చేందుకు మనం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాము.

# కేసీఎల్-3 ఎన్టీఆర్ ట్రోఫీ విజేత కనేకల్లు ఆర్డిటి జట్టు



కనేకల్లు ఆర్డిటి జట్ల మధ్య ఆదివారం నిర్వహించిన ఫైనల్ క్రికెట్ పోటీల్లో కనేకల్లు ఆర్డిటి జట్టు గెలుపొందింది. విజేత జట్టుకు ఎన్టీఆర్ ట్రోఫీతో పాటు రూ.లక్ష నగదు, రన్నర్ కు రూ.50వేల నగదు బహుమతి అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ఇరు జట్ల క్రీడాకారులను అభినందిస్తూ వారికి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోటీల్లో గెలుపు ఓటములను సమానంగా భావిం చాలన్నారు. గెలిచినవారు, ఓడినవారు ఇద్దరు మనవాళ్లే కాబట్టి ఈ పోటీల్లో రాయదుర్గం విజయం సాధించిందన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల పరస్పర సహకారం, స్నేహభావం, నాయకత్వ లక్షణాల పెంపునకు దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా వాతావరణాన్ని కల్పించడం ద్వారా భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకునే క్రీడాకారులు తయార వుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పుర స్కరించుకుని కేసీఎల్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీలను ఘనంగా నిర్వహించిన కాలవ ఫౌండేషన్ చైర్మన్ భరత్‌ను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించి యువతకు వేదిక కల్పించాలని ఎమ్మెల్యే కాలవ ఆకాంక్షించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2018లో ఎన్టీఆర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించామని ఫౌండేషన్ చైర్మన్ కాలవ భరత్ వివరించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, ప్రతిభను వెలికితీయడం, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కేసీఎల్ సీజన్-1 లో 129 క్రికెట్ జట్లు, సీజన్-2 లో 203 జట్లు, సీజన్-3లో 217 జట్లు పాల్గొన్నా యన్నారు. కాలవ ఫౌండేషన్ కేవలం క్రీడలకే పరిమితం కాకుండా సమాజానికి ఉప యోగపడే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, ఇండో అమెరికన్ బసవతారకం ఆసుపత్రి సహకారంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహింపచేశామన్నారు. ఈ ఏడాది పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశామ న్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరి సహకారం, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానన్నారు. టిడిపి మండల అధ్యక్షులు, యువత, కాలవ టీం సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కేసీఎల్-3 ఎన్టీఆర్ ట్రోఫీ క్రికెట్ పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ భరత్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, పూజారి శివ, మండల పార్టీ అధ్యక్షులు కాదలురు మోహన్ రెడ్డి, కురుబ హనుమంతు, వన్నా రెడ్డి, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజ్, సుదర్శన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ యోగా చేయాలి



జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, దీనిని ఏర్పాటు చేసుకునేందుకు పనిచేసిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. యోగాపై అవగాహన కల్పించేందుకు నెల రోజులుగా ప్రయత్నం చేస్తున్నామని, అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క అవగాహనను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు.ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారత దేశంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ , మన రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నారన్నారు.గతంలో యోగా అంటే తెలిసేది కాదని, సీఎం చంద్రబాబు నాయుడు యోగా కార్యక్రమాన్ని ఒక ప్రక్రియగా తీసుకువచ్చి మనలో యోగాని భాగం చేశారన్నారు. మానసిక, ఫిజికల్, ఇతర రకాల సమస్యలు అన్నీ తగ్గిపోయేలా యోగా ఉపయోగపడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇంతకుముందు విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగిందని, అప్పటినుంచి ప్రతి ఇంట్లోనూ యోగా భాగస్వామ్యం అయిందని, ఇది సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చలవ అని తెలిపారు. ప్రతి ఒక్కరూయోగాలోభాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగాంధ్రపై పలు కాంపిటీషన్లను నిర్వహించగా అందులో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్, అర్బన్ ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, తదితరులు మెమెంటోలను అందజేశారు.ఈసందర్భంగాయోగామాస్టర్లు ఆంజ నేయులు, నిరంజన్, తిప్పయ్య, సుశీల అందరి చేత యోగాసనాలు వేయించారు.ఈకార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్డీఓరామ్మోహన్, ఫారెస్ట్సెటిల్మెంట్ అధికారి రామ కృష్ణారెడ్డి, నగరపాలక



సంస్థకమిషనర్జస్వంత్‌రావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ లాల్యా నాయక్, ఆయుష్ వైద్యాధి కారి డా.తిరుపతి నాయుడు, డిపిఓ నాగరాజునాయుడు, డిప్యూటీ డిఈఓ శ్రీనివాస రావు, డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఆర్డీఏ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బా కొఠారి, ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, అనధి .కారులు, పెద్దఎత్తున ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులూ.. అన్ని హాస్టళ్లను సీజ్ చేయండి



- అనుమతులు లేని కాలేజీ, స్కూల్ హాస్టళ్లు కుప్పలు తెప్పలు
- చర్యలు తీసుకోవాలి
- లేకపోతే భారీ ఉద్యమం
- దళితుల విద్యా సంస్థలు సీజ్ చేసి, అగ్ర వర్ణాలకు కొమ్ము కాస్తున్న అధికారులు
- న్యాయవాది, బీఎస్పీ నాయకులు హరి ప్రసాద్

**అనంతపురం 21 జూన్ మనంన్యూస్ :** అనంత గ్రామీణం రాజీవ్ కాలనీలో అనుమతి లేకుండా నడుపుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీ బాలికల వసతిగృహాన్ని ఇంటర్ బోర్డు ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్, ఎంపీడీఓ దివాకర్, అహుడా, పోలీసు, పంచాయతీ అధికారులు సీజ్ చేసి తాళం వేయడం సరైన చర్య అని న్యాయవాది, బీఎస్పీ నాయకులు హరి ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కన్నారు. కానీ ఇది ఒక్కటే కాదు ఇలాంటి అనుమతిలేని, భద్రత లేని వసతిగృహాలు అనంతపురంజిల్లాలోవందలసంఖ్యలో నడుస్తున్నాయి, ఈ వసతిగృహాల్లో చదువుతున్న పేద, దళిత, బీసీ, మైనారిటీ బాలికల భద్రత, భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు దళితుల మీద నిబధనలను అమలు చేస్తూ, అగ్ర వర్ణాల విద్యా సంస్థల వైపు కన్నెత్తి చూడడం లేదని హరి ప్రసాద్ ఆరోపించారు. నాగనందయ్య వంటి బిల్డర్లు స్థల యజమానులకు తెలియకుండా అంతస్తులు నిర్మించి అద్దెకు ఇచ్చి లాభాలు కొల్లగొడుతున్నారు అని అన్నారు. అధికారులు కేవలం ఒక్కటి సీజ్ చేసి తమ బాధ్యత పూర్తి అయిందని అనుకుంటే పెద్ద తప్పు తప్పు పట్టారు. అనంతపురం జిల్లాలోని అన్ని ప్రైవేటుకాలేజీల హాస్టళ్లు, వసతి గృహాలను వెంటనే సర్వే చేసి, అనుమతులు లేని వాటిని సీజ్ చేయాలి డిమాండ్ చేశారు. బాలికల సురక్ష, ఆహారం, సౌకర్యాలు, అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేయాలి. అనుమతులు లేకుండా వసతి గృహాలు నడుపుతున్న కాలేజీ, స్కూల్ మేనేజ్‌మెంట్లపై కేసులు నమోదు చేసి చర్యలుతీసుకోవాలనిడిమండ్‌చేశారు. ఈ విషయంపైఅధికారులు తక్షణం భారీ స్థాయిలో చర్యలు తీసుకోకపోతే, బీఎస్పీ నాయకత్వంలో దళిత, బీసీ, మైనారిటీ విద్యార్థులు, తల్లిదండ్రులు, సంఘాలతో కలిసిభారీ ఉద్యమానికిదిగుతాంఅని హెచ్చరించారు. అనంతపురం నుంచి అమరావతి వరకు రాష్ట్రవ్యాప్తంగాఆందోళనలుచేపడతాంఅని తెలిపారు. బాలికలభవిష్యత్తుతోఎవరూచేసుకునే రాజకీయాలను, వ్యాపారాలను సహించేది లేదన్నారు.

# కళ్యాణదుర్గంలో దొంగలు బీభత్సం



**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 21 మనంన్యూస్:** జయనగర్ కాలనీ లో నార్త్ హై స్కూల్ పక్కన కిరోసిన్ సుధాకర్ ఇంట్లో శనివారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో తలుపులు పగులగొట్టి బీరువాలు బద్దలుకొట్టారు. ఇనుపబీరువాలోదాచినబంగారాన్నిఎత్తుకెళ్లాలని ప్రయత్నించారు. దొంగల ఆశ నెరవేరలేదు. లాకర్ ఓపెన్ కాకపోవడంతో వదిలేశారు. బీరువాలో దాచిన10తులాలకు పైగా బంగారు , కొంత నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ సి ఐ హరినాథ్ సంఘటన స్థలానికివెళ్లివేలిముద్రలుసేకరించి కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా కుంచపరివార వేదిక శివభద్రయ్య మంగళ గౌరమ్మ వారి షష్ఠి పూర్తి వేడుకలు

– ముఖ్య అతిథులుగా బెతూరుపాళ్య జె రాజు హలుకూరు కాంతరాజు



**మడకశిర,జూన్ 21,మనంన్యూస్:** కర్నాటకలోని కుంచపరివార వేదిక నిర్వాహకులు, కుంచిటిగర మార్గ దర్శకులు కుంచపరివార వారి శ్రీమతి మంగళ గౌరమ్మ శ్రీ శివభద్రయ్యవారి 60వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్బంగా షష్ఠి వేడుకలను అంగ రంగా వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం బెంగళూరు నగరం లోని కెజి లక్కేనళ్ళిలోని శివభద్రయ్య వారి స్వగృహంలో షష్ఠి పూర్తి వేడుకలను పండుగా వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిబిఎంపి మాజీ అధ్యక్షుడు,చిత్ర దుర్గ జిల్లా కుంచిటి వక్కలిగర సంఘం అధ్యక్షుడు బెతూరు పాళ్య జె.రాజు,ఏపీ మడకశిర నియోజక వర్గం కుంచిటిగర సంఘం మాజీ గౌరవ అధ్యక్షుడు హలుకూరు కాంతరాజు,కర్నాటక కుంచ పరివార వేదిక సుబ్రహ్మణ్యం,తదితరులు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు శ్రీమతి మంగళ గౌరమ్మ శివభద్రయ్యలకు శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. స్వీట్స్ తినిపించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షష్ఠి పూర్తి వేడుకలు విందు భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా కుంచపరివార వేదిక నిర్వాహకులు శివభద్రయ్య మాట్లాడుతూ తమ షష్ఠి పూర్తి వేడుకలకు తమ ఆహ్వానం మన్నించి ప్రత్యేక్షంగా, పరోక్షంగా, ఫోన్లలో,మెసేజ్,వాట్సాప్, సోషల్ మీడియా, పేస్ బుక్,తదితర విధాలుగా తమకు శుభాకాంక్షలు తెలియజేసి దీవించి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కుంచపరివార శివభద్రయ్య పేరుపేరున ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కర్నాటక,ఏపీ నుండి వివిధ ప్రాంతాలకు చెందిన కుంచిటి వక్కలిగర సంఘం నాయకులు, సోదర సోదరి మణులు,యూత్స్,కుంచపరివార వేదిక నిర్వాహకులు,సభ్యులు,వేలాది సంఖ్యలో కుంచిటి వక్కలిగ శ్రేణులు పాల్గొన్నారు.





# నషా ముక్త్ భారత్ అభియాన్ సప్తా పోస్టర్ల విడుదల



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 21 మనంన్యూస్ :** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర - 2026 కార్యక్రమంలో భాగంగా ఆదివారం అనంతపురం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ సప్తా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించి, అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ సప్తా పోస్టర్లను జిల్లా కలెక్టర్,అర్బన్ఎమ్మెల్యే,జిల్లాఎస్పీ,జాయింట్ కలెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరి ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం చంద్రబాబు లక్ష్యం:. ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం జూన్ 21 మనంన్యూస్ :** రాష్ట్రాన్ని సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాయదుర్గంలోని మున్సిపల్ ఆఫీసు ఎదుట ఆదివారం నిర్వహించిన యోగాసనాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సంకల్పానికి ప్రజలు అన్ని విధాలుగా మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రతి వ్యక్తి తన రోజువారీ జీవితంలో యోగాను ఒక అంతర్భాగంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యవంతులైన వ్యక్తులు, కుటుంబాలు, సమాజ నిర్మాణానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సంపూర్ణమైన, సమతుల్యమైన జీవన విధానం మంచి దీర్ఘాయుష్షునకు దోహదపడుతుందన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రజలు ఏడాది పొడవునా యోగాను నిరంతరంగా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించడం సంతోషకరమైన పరిణామమన్నారు. రాష్ట్రంలో ప్రతిఒక్కరి ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కోసం చంద్రబాబు తపన పడుతున్నారన్నారు. ఆధునిక జీవనశైలిలో వచ్చిన మార్పుల కారణంగా పెరుగుతున్న అనారోగ్య సమస్యలనుఅధిగమించేందుకుయోగా సమర్థవంతమైన మార్గంగా నిలుస్తోందని తెలిపారు. "సంపద అంటే..! కేవలం ఆస్తులు, అంతస్తులు కాదని, ఆరోగ్యమేతొలిసంపదని" పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, సంతృప్తినే లక్ష్యంగా ప్రభు త్వం పనిచేస్తోందన్నారు. రాయదుర్గంనియోజ కవర్గంలోని ప్రతి సచివాలయ పరిధిలో యోగా ఆసనాల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి యోగా పట్ల అవగాహన పెంచాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవన విధానంలో యోగాను అలవాటు చేసుకుని ఆరోగ్యకరమైన జీవితం వైపు అడుగులు వేయాలనిఎమ్మెల్యేకాలవశ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం,మాజీ కౌన్సిలర్లు బండి భారతి, కురుబ ప్రశాంతి,బిజేపివసుంధర దేవి, పాల్గొన్నారు.



# భాష్యం విద్యాసంస్థల్లో అంతర్జాతీయ యోగా ,ఫాదర్స్ డే వేడుకలు

**అనంతపురం జూన్ 21 మనంన్యూస్ :** అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డ్ నందు గల భాష్యం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు ఫాదర్స్ డేని విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు యోగా ఆసనాలు, ప్రాణాయామాలు నిర్వహించి యోగా వల్ల కలిగే శారీరక మానసిక ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. యోగా ద్వారా ఏకాగ్రత పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైల్ని అలవర్చుకోవచ్చునని తెలిపారు . సమయం యోగాకు కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. భాష్యం పాఠశాలలో ధ్యానం యోగాకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల గౌరవం, కృతజ్ఞత భావం ప్రతి విద్యార్థిలో ఉండాలని, వారి ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పాటల పోటీలను నిర్వహించి అందులో విజేతలైన తండ్రులకు మెడల్స్ ను ట్రోఫీలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ, వైస్ ఛైర్మన్ హనుమంతరావు మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ అనంతపురం జిల్లా జెడ్ ఈవో రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ హెచ్ ఎం సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హిరేగుంటనూరు శ్రీ ద్యామలాంభ దేవికి విశేష పూజలు



**అమరాపురం,జూన్ 21,మనంన్యూస్:** కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా తాలూకా హిరే గుంటనూరు గ్రామంలో వెలసిన శ్రీ ద్యామలాంభ దేవికి జేష్ఠ మాసం తొలి ఆది వారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవ స్థానంఅర్చకులుమంజునాథ్,మనోజ్ స్వామిలు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం అమ్మ వారికి వివిధ అభిషేకములు, కుంకుమ అర్చనలుజరిపి,ప్రత్యేకఅలంకరణ చేసి నైవే ద్యం సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదం విత రణ చేసారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాకుండా కర్ణాటక,ఉమ్మడి అనంత పురముజిల్లాలకుచెందినవివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్లుమర్రిలో రైతులకు ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

**- టిడిపి మండల కన్వీనర్ కల్లు మర్రి నాగరాజు**



**మడకశిర,జూన్ 21,మనంన్యూస్:** మడకశిర మండలం,కల్లుమర్రి గ్రామంలో ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తన కాయలను రైతులకు ఆదివారం పంపిణీ చేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతు సంక్షేమం అభిరుద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిన విషయం తెల్సిందే నన్నారు.దీనిలో భాగంగానే ఖరీఫ్ లో వేరుశనగ పంట సాగుచేసే రైతులకు 40%శాతం రాయితతో వేరు శనగ విత్తన కాయలను సకాలంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ఇంచార్జీ టిడిపి పంచాయతీ అధ్యక్షుడు కదిరి నరసింహమూర్తి, పార్టీ సీనియర్ నాయకులు నారాయణగౌడ్, వెంకటేష్, పెద్ద మూర్తి,రామాంజప్ప, డీలర్ నరసింహప్ప తదితరులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**అమరాపురం,జూన్ 21,మనంన్యూస్:** అతి పురాతనమైన ప్రసిద్ధి శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి జేష్ఠ మాసం తొలి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం అర్చకులు సిద్దలిం గేశ్వర స్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాకుండా కర్ణాటక,ఉమ్మడి అనంత పురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగా ఆరోగ్యకరం

**ఆత్మకూరు జూన్ 21 మనంన్యూస్ :** యోగ మనిషికి ఎంతో ఆరోగ్యకర మైనదని ఎంపీడీవో లక్ష్మి నరసింహ పేర్కొన్నారు ఆదివారం మండల కేంద్రం ఆత్మకూరు మండల పరిధిలోని అన్ని పంచాయతీ గ్రామాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు ఈ నేపథ్యంలో ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మండల స్థాయి అధికారులు సిబ్బంది విద్యార్థులు యోగా చేశారా యోగ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు



# మరణం ఇంత గొప్పదా...!

**- మృత్యువుకు ప్రతి ఒక్కరూ ఎందుకు భయపడతారు?**



**మడకశిర,జూన్ 21,మనంన్యూస్:** మరణం ఎంత గొప్పదో,మృత్యు వుకు ప్రతి ఒక్కరు ఎందుకు భయపడతారు? పాఠకుల కోసం "మనం" ప్రత్యేక కథనం. జనన మరణాలు సృష్టి నియమాలు విశ్వం యొక్క సమతుల్యతకు ఇవి చాలా అవసరం. మరణమే లేకుంటే ఎన్నెన్ని అనర్థాలో! అదేంటో తెలుసుకోవాలని ఉందా? అయితే ఈ కథను తప్పకుండా చదవండి (డోంట్ మిస్ ఇట్).ఒకసారి ఒక రాజు తన రాజ్యం వెలుపల ఒక చెట్టు క్రింద కూర్చున్న సన్యాసి వద్దకు వెళ్ళాడు. అతనిని కలిసి "ఓ స్వామీ! నేను అమరత్వం పొందగలిగే మూలికా ఔషధం ఏదైనా ఉంటే దయచేసి నాకు తెలియజేయండి"అని అడిగాడు. అప్పుడా సన్యాసి "ఓ రాజా ! దయచేసి మీరు ఎదురుగా ఉన్న రెండు పర్వతాలను దాటండి. అక్కడ మీకు ఒక సరస్సు కనిపిస్తుంది. దాని నీరు త్రాగండి. మీరు అమరత్వం పొందుతారు" అని చెప్పాడు.రెండు పర్వతాలు దాటిన తర్వాత రాజుకు ఒక సరస్సు కనిపించింది. అతను నీరు తాగడానికి వెళ్ళబోతున్నప్పుడు అతనికి బాధాకరమైన మూలుగులు వినిపించాయి. అతను నీరు తాగకుండా ఆ గొంతును అను సరించాడు. చాలా బలహీనమైన వ్యక్తి ఒకడు పడుకుని నొప్పితోబాధపడుతున్నాడు.రాజు కారణం అడగగా"నేను సరస్సులోని నీటిని తాగి అమరుడనయ్యాను. నాకు నూరేళ్లు నిండిన తర్వాత నా కొడుకు నన్ను ఇంటి నుంచి గెంటి వేశాడు.గత యాభై ఏళ్లుగా నన్ను చూసుకునే వారు లేకుండా పడి వున్నాను. నా కొడుకు చనిపోయాడు. నా మనుమలు ఇప్పుడు వృద్ధుల య్యారు. నేను కూడా తినడం, నీరు త్రాగటం మానేశాను. అయినా నేను ఇంకాబ్రతికేఉన్నాను."రాజు ఆలోచించాడు. "అమరత్వం, వృద్ధాప్యం యొక్క ప్రయోజనం ఏమిటి?" నేను అమరత్వంతో పాటు యవ్వనం పొందితే? పరిష్కారంకోసంమళ్లీసన్యాసిదగ్గరకెళ్ళి అడిగాడు. "నాకు అమరత్వంతో పాటు యవ్వనంకూడా లభించే మార్గం తెలపండి"అనిసన్యాసి ఇలా అన్నాడు. "సరస్సు దాటిన తర్వాత మీకు మరొక పర్వతం కనిపిస్తుంది. దాన్ని కూడా దాటండి. అక్కడ మీకు పసుపు రంగు పండ్లతో నిండిన చెట్టు కనిపిస్తుంది, వాటిలో ఒకటి తీసుకుని తినండి. మీరు అమరత్వంతో పాటు యవ్వనం కూడా పొందుతారు."రాజు బయలుదేరి మరో పర్వతాన్ని దాటాడు.అక్కడ అతనికి పసుపు రంగు పండ్లతో నిండిన చెట్టు కనిపించింది. పండ్లను తెంపి తినబోతుంటే కొందరు గట్టిగా అరుస్తూ పోట్లాడుకోవడం వినిపించింది. ఇంత మారుమూల ప్రదేశంలో ఎవరు పోట్లాడుకుంటారని ఆలోచించాడు.నలుగురు యువకులు గొంతెత్తి వాదించుకోవడం చూశాడు. అలా వాదించుకుంటూ ఈ మారు మూలలో పోట్లాడుకోవడానికి కారణం ఏమిటని రాజు వాళ్ళని అడిగాడు. వారిలో ఒకరు "నాకు 250 ఏళ్లు, నా కుడి వైపున ఉన్న వ్యక్తికి 300 సంవత్సరాలు. అతను నాకు ఆస్తి ఇవ్వడం లేదు. రాజు సమాధానం కోసం అవతలి వ్యక్తి వైపు చూసినప్పుడు అతను చెప్పాడు."నా కుడి వైపున మా నాన్న వున్నాడు. అతనికి 350 సంవత్సరాల వయస్సు. అతను తన ఆస్తిని నాకు ఇవ్వనప్పుడు, నేను నా కొడుకుకు ఎలా ఇస్తాను? ఆ వ్యక్తి అదే ఫిర్యాదును కలిగి వున్న 400 సంవత్సరాల వయస్సు గల అతని తండ్రిని సూచించాడు. ఆస్తి



కోసం అంతులేని మా పోరాటాలను చూసి తట్టుకోలేక మా గ్రామ ప్రజలు మమ్మల్ని గ్రామం నుండి వెళ్లగొట్టారని వారందరూ రాజుతో చెప్పారు.రాజు దిగ్భ్రాంతికి గురై సన్యాసి వద్దకు తిరిగి వచ్చి"మరణం యొక్క ప్రాముఖ్యతను నాకు తెలియచేసినందుకు ధన్యవాదాలు" అన్నాడు. అపుడు ఆ సన్యాసి ఇలా అన్నారు.మరణం ఉంది కాబట్టే ప్రపంచంలో ప్రేమ ఉంది.మరణాన్ని నివారించే బదులు, మీరు ప్రతిరోజూ, ప్రతి క్షణం సంతోషంగాజీవించండి.మిమ్మల్నిమీరు మార్చుకోండి. అపుడు ప్రపంచం మారుతుంది. మీరు స్నానం చేసేటప్పుడు భగవంతుని నామాన్ని జపిస్తే అది తీర్థ స్నానం (పవిత్ర స్నానం) లాగా ఉంటుంది.ఆహారం తినేటప్పుడు జపం చేస్తే ప్రసాదం అవుతుంది.నడిచేటప్పుడుజపిస్తేఅది తీర్థయాత్ర లాగా ఉంటుంది.ఆహారం వండేటప్పుడు జపం చేస్తే మహా ప్రసాదం అవుతుంది.నిద్రించే ముందు జపంచేస్తేధ్యాననిద్రలాగాఉంటుంది. పనిచేసేటప్పుడు జపిస్తే అదిభక్తి అవుతుంది. ఇంట్లో జపిస్తే ఇల్లే దేవాలయం అవుతుంది. అరుణాచల శివ.



**సమాచారసేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్**
**సీనియర్ జర్నలిస్టు,**
**తమ్మడేపల్లి**
**అమరాపురం మండలం.**

## పోలేపల్లి నరసింహులు ఆధ్వర్యంలో శర వేగంగా పాపనాసేశ్వర ఆలయ నిర్మాణ పనులు





**సోమందేపల్లి టౌన్ జూన్ 21 మనంన్యూస్ :** మండలంలోని నడింపల్లి సమీపంలో శ్రీ పాపనాసేశ్వర ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వైసిపి నాయకులు పోలేపల్లి నరసింహులు ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం ఊపందుకుంది. దాదాపుగా రు,50 లక్షలు ఆలయ నిర్మాణానికి ఖర్చు పెడుతున్నట్లు తెలుస్తోంది. తన సహచరుడు సోమందేపల్లికి చెందిన మీసాల నరసింహమూర్తి, ఆర్.టి.ఐ కార్యకర్త బాబు ప్రసాద్, గ్రామస్తులు సహకారంతో ఆలయ పనులు చేపట్టారు. దాదాపు పది నుండి 20లక్షలకు పైగా పోలేపల్లి నరసింహులు ఆలయ నిర్మాణానికి సహకారం అందించినట్లు తెలుస్తోంది. వందల సంవత్సరాల చరిత్ర గల పురాతన ఆలయాన్ని, పునర్నిర్మించి వచ్చే ఏడాది శివరాత్రి పర్వదినానికి పనులు పూర్తి చేసేలా నడుం బిగిం చారు. కుప్పం కు చెందిన ప్రముఖ శిల్ప కళాకా రులు శిల్ప కళానైపుణ్యంతో అద్భుత రీతులు పనులు చెక్కడం ప్రారంభించారు. ఆలయ నిర్మాణం పట్ల చుట్టు పక్కల గ్రామాలప్రజలు హర్షం వెలిబుచ్చుతున్నారు. తన సొంత గ్రామానికి ఆలయాన్ని నిర్మిస్తున్న పోలేపల్లి నరసింహులను పలువురు ప్రశంసిస్తున్నారు.దగ్గరుండి పనులు చేయిస్తున్న పోలేపల్లి నరసింహులు..వచ్చే శివరాత్రికి గుడి నిర్మాణంపూర్తి..సోమందేపల్లి మండలం నడిమిపల్లి సమీపంలో శ్రీ పాపనాసేశ్వర ఆలయ నిర్మాణం వేగంగా జరుగుతోంది, వైసీపీ నాయకులు పోలేపల్లి నరసింహులు గ్రామస్తుల సహకారం తో తన సొంత నిధులతో ఈ ఆలయ నిర్మాణం చేయిస్తున్నారు, కుప్పం కు చెందిన ప్రముఖ సిల్పులతో ఈఆలయనిర్మాణంచేయిస్తున్నారుపోలేపల్లి నరసింహులు, గ్రామస్తుల సాకారంతో, ఐ కార్యకర్త బాబూప్రసాద్ తోడుగా ఈ ఆలయ పనులు చురుకుగా చేస్తున్నారు సిల్పులు, వంద సంవత్సరాల చరిత్రఉన్నఈ ఆలయంని పునర్ నిర్మించి శివయ్యకు ఇష్టమైన శివరాత్రి కి ఈ గుడి ముస్తాబు అయ్యి ఉంటుందిఅనీపోలేపల్లి నరసింహులు తెలిపారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 20 మందికి ఆర్థిక సాయం



ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం జూన్ 21 మనంన్యూస్ :** నియోజకవర్గంలోని 20 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.6.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం తన స్వగృహంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసినసందర్భంగాఆయన మాట్లాడారు... గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అనేక మంది పేద ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు స్వంతంగా వైద్య ఖర్చులు భరించే స్థోమత లేక ఇబ్బందులు పడుతుంటారన్నారు. అటువంటి పరిస్థితుల్లో బంధువులు, మిత్రుల వద్ద అప్పులు చేసి చికిత్స చేయించుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. అలాంటి నిరుపేద కుటుంబాలకు కొంతైనా ఉపశమనంకలిగించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని చెప్పారు. పేదలను ఆదుకోవాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి ద్వారా భారీ మొత్తంలో ఆర్థిక సహకారం అందిస్తున్నా రన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో గత రెండేళ్ల కాలంలో ఇప్పటివరకు 407 మందికి రూ.2 కోట్ల 64 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు. ఇంత పెద్ద మొత్తంలో సహాయం అందుతున్నప్పుడు లబ్ధిదారుల ముఖాల్లో కనిపించే ఆనందం, సంతృప్తి తమకు మరింత సేవా స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ఎంతో గొప్ప విషయమన్నారు. కష్ట సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందన్న ధీమావారిలో కల్పించడం జరుగుతోందన్నారు. ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థంగా ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వన్నారెడ్డి, కురుబ మల్లెన్న, మాజీ జెడ్పిటిసి శ్రీ రాములు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రఘు, నేత్రపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా నీట్ పునఃపరీక్ష

– జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 21 మనంన్యూస్ :** జిల్లాలో సజావుగా నీట్ పునఃపరీక్ష నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని శ్రీ సాయి బాబా నేషనల్ డిగ్రీ కాలేజ్‌లో, నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ (ఆర్ట్స్ కాలేజ్) వద్దనున్న గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ బాయ్స్, నగరంలోని ఆర్టీవో ఆఫీస్ వద్దనున్న కేఎస్ఎన్ గవర్నమెంట్‌డిగ్రీకాలేజ్ ఫర్ ఉమెన్, నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అనంతపురంకాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, జేఎన్టీయూ ఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ( అటోనమస్), నగరంలోని ఇంజనీరింగ్ కాలేజీ రోడ్లో ఉన్న గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ లలో జరుగుతున్న నీట్ పునఃపరీక్షను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ పునఃపరీక్షను ఎటువంటి ఇబ్బంది లేకుండా సి.ఆర్.పి.ఎఫ్ సపోర్టుతోనే ప్రశ్నాపత్రాలను షిఫ్ట్ చేయడం జరిగిందన్నారు. నగరంలోనే ఐదు కళాశాలల్లో జరుగుతున్న నీట్ పునఃపరీక్షను పరిశీలించడం జరిగిందని, ఎక్కడా ఇబ్బంది లేకుండా నీట్ పునఃపరీక్షను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి లొకేషన్ లోనూ అనౌన్స్మెంట్ చేస్తున్నామని, కటాఫ్ టైం ఒక సెకండ్ దాటినా కూడా ఎవరిని అనుమతిం చడానికి వీలులేదని, అది కూడా అందరికీ చెప్పడం జరిగిందని, దీనిపై అనౌన్స్మెంట్ కూడా చేస్తున్నామని, కటాఫ్ టైం కు అయిదు నిమిషాలు ముందు నుంచి ప్రతి నిమిషం అనౌన్స్మెంట్ చేపిస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కన జిరాక్స్ కేంద్రాలను మూసివేయడం జరిగిందని, సెక్షన్ 144 అమలు చేస్తున్నామని, ఈ చుట్టు పక్కల ఎవరూ కలిసి ఉండడానికి వీలులేదన్నారు. ఎటువంటి ఇబ్బంది రావడానికి వీలు లేకుండా పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయడంజరిగిందన్నారు. పరీక్ష సమయం అయిపోయిన తర్వాత స్క్రైబ్స్‌కి అదనంగా సమయం ఉంటుందని, పరీక్ష పూర్తి అయ్యాక డిపార్ట్మెంట్ ద్వారా ప్రశ్నాపత్రం లను తరలించడం జరుగుతుందని తెలిపారు .అనంతపురం నగరంలో 7 కేంద్రాల్లో, గుత్తి పట్టణంలో 2 కేంద్రాల్లో నీట్ పునఃపరీక్ష నిర్వహిం చగా, జిల్లాలో మొత్తం 9 కేంద్రాల్లో 3,960 మందికి గాను, 3,508 మంది హాజరుకాగా, 452 మంది గైర్హాజరు అవ్వగా, 88.58 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు.

# మడకశిరలో రాష్ట్ర సమాచార కమిషనర్ రవి యాదవ్ ఆకస్మిక పర్యటన



– ఘనంగా సన్మానించిన డాక్టర్ శ్రీనివాస్ మూర్తి చైర్మన్ లక్ష్మీనారాయణలు

**మడకశిర,జూన్ 21,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ రవి యాదవ్ తన వ్యక్తిగత కార్యక్రమంలో భాగంగా ఆదివారం మడకశిరలో అకస్మికంగా పర్యటించారు. సందర్భంగా,ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ ధోని శ్రీనివాసమూర్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ తదితరులు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్బంగా వారు ఆయనకు శాలువాకప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.రాష్ట్రంలో పారదర్శక పాలన, సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలు, ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం పెంపు, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, స్థానిక అభివృద్ధి అంశాలపై విస్తృతంగావారు చర్చించారు.ప్రజాస్వామ్యంలో సమాచార హక్కు అత్యంత కీలకమైన సాధనమని, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడంలో పారదర్శకత ముఖ్య పాత్ర పోషిస్తుందని రాష్ట్ర సమాచార కమిషనర్ రవి యాదవ్ తెలిపారు.ఈ సందర్బంగా వారు మడకశిర ప్రాంత అభివృద్ధి, ప్రజలకు సమాచార ప్రాప్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు సంబంధించిన పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహరాజా,టిడిపి సీనియర్ నాయకుడు జమ్మలబండ భోజరాజు, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రదుర్గ జిల్లా కుంచిటివక్కలిగర సంఘం అధ్యక్షుడు బెతూరుపాళ్య రాజుకు ఘన సన్మానం




**అమరాపురం,జూన్ 21,మనంన్యూస్:** బిబిఎంపి మాజీ అధ్యక్షుడు,చిత్రదుర్గ జిల్లా కుంచిటి వక్కలిగా సంఘం అధ్యక్షుడు,హిరియురు ఉప ఎన్నికల్లో పోటీచేయనున్న ఎమ్మెల్యే అభ్యర్థి బెతూరుపాళ్య జె.రాజు కు కుంచిటి వక్కలిగర సోదరులు ఘనంగా సన్మానించారు.ఆదివారం బెంగళూరు మహా నగరంలో జికె లక్కేనళ్ళిలో జరిగిన కుంచపరివార వేదిక నిర్వాహకులు శ్రీమతి మంగళ గౌరమ్మ శివ భద్రయ్యవారి షష్ఠి పూర్తి వేడుకలకు అయన ముఖ్య ఆతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా కుంచపరివార వేదిక ఆధ్వర్యంలో శివభద్రయ్య కుటుంబ సభ్యులు కలసి శాలువా కప్పి,పూలహారం వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుంచపరివార వేదిక సుబ్రహ్మణ్యం,ఏపీ మడకశిర కుంచిటిగర సంఘం మాజీ గౌరవ అధ్యక్షుడు హలుకురు కాంతరాజు, సంఘం నాయకుడు అగళి మండలం కరిదాసనపల్లి గ్రామానికి చెందిన చార్టెడ్ అకౌంటెంట్ (సిఎ) మధు తదితరులు, కర్నాటక,ఏపీ ప్రాంతాలకు చెందిన కుంచిటి వక్కలిగర సోదర సోదరిమణులు,యూత్స్ లు పాల్గొన్నారు.



# భాష్యం విద్యాసంస్థల్లో అంతర్జాతీయ యోగా వేడుకలు



**అనంతపురం, జూన్ 21,మనంన్యూస్ :** అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డ్ నందు గల భాష్యం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డేని విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు యోగా ఆసనాలు ప్రాణాయామాలు నిర్వహించి యోగా వల్ల కలిగే శారీరక మానసిక ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.యోగా ద్వారా ఏకాగ్రత పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైల్ని అలవర్చుకోవచ్చునని తెలిపారు. సమయం యోగాకు కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. భాష్యం పాఠశాలలో ధ్యానం, యోగాకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల పట్ల గౌరవం, కృతజ్ఞత భావం ప్రతి విద్యార్థిలో ఉండాలని, వారి ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పాటల పోటీలను నిర్వహించి అందులో విజేతలైన తండ్రులకు మెడల్స్ ను ట్రోఫీలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, అనంతపురంజిల్లా జెడ్ఈవో రవివర్మ,ప్రిన్సిపల్‌బాలకృష్ణ, హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గూగూడు జంట స్వాములను దర్శించుకున్న జనసేన నాయకుడు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్



**బుక్కరాయసముద్రం జూన్ 21, మనంన్యూస్ :** హిందూ–ముస్లింల మతసామరస్యానికి ప్రతీకగానిలిచిన గూగూడుకుల్లాయిస్వామి, ఆంజనేయ స్వామి జంట ఆలయాలను జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ దర్శించుకున్నారు. ఆదివారం ఆయన ఆలయానికి చేరుకుని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి మెలసి పూజించే ఇలాంటి పవిత్ర క్షేత్రాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గూగూడు జంట స్వాముల కృపతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆయన స్వామివార్లను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ మాసినేని స్కూల్లో యోగా దినోత్సవం

### పాఠశాల మానేజ్మెంట్ మాసినేని అమరేంద్ర, మాసినేని స్వాతి ఆధ్వర్యంలో నిర్వహణ



**అనంతపురం (గుత్తి) జూన్ 21 మనంన్యూస్** : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ మసినేని ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పాఠశాల మానేజ్మెంట్ మాసినేని అమరేంద్ర, మాసినేని స్వాతి ఆధ్వర్యంలో విద్యార్థులతో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ యోగాసనాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమం ప్రిన్సిపల్ ఉమా మహేశ్వర్ రావు, శ్రావ్య శ్రీ, పాఠశాల ఇన్చార్జ్లు పవన్, చంద్రశేఖర్ రెడ్డి మరియు పీ.ఈ.టీ. తిరుమలేష్ మరియు కౌసల్య ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ మరియు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని విద్యార్థు లకు సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగా పట్లతమఆసక్తిని కనబరిచారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## సింగేపల్లి గ్రామంలో ఇంటివద్దకే ఎలుగుబంటి

### - భయందోళనలో గ్రామస్తులు



**మడకశిర,జూన్ 21,మనంన్యూస్:** మడకశిర మండలం సింగేపల్లి గ్రామంలోఇళ్లముందుకుఎలుగుబంటిరావడంతో గ్రామస్తులు భయాందోళనలో పడ్డారు. ఉదయం గ్రామసమీపంలోకి ఎలుగుబంటి రావడంతో గ్రామ యువ కులు కేకలు వేస్తూ పొలాల వైపు తరిమికొట్టడంతో ప్రజలు ఊపిరి పీల్చుకు న్నారు. రాత్రి,పగలు తేడా లేకుండా గ్రామ పరిసరాల్లో వరుసగా ఎలుగు బంట్లు సంచరిస్తుదండంతోగ్రామమహిళలు,చిన్నపిల్లలుభయంతోవణుకుతున్నారు. బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. అడవుల్లో నీరు, ఆహారకొరత వల్లే గ్రామాల్లోకి ఇలఅడవి జంతువులువస్తున్నాయనిస్థానికులఅభిప్రాయం వ్యక్తం చేసారు. అటవీశాఖఅధికారులువెంటనే స్పందించి గ్రామాల సమీపంలో నీటి కుంటలుఏర్పాటుచేయాలని సింగేపల్లిగ్రామస్థులు కోరారు. ఏదిఏమైనను ఎలుగుబంట్లసంచారంతో గ్రామప్రజలుఅప్రమత్తంగాఉండాలనిసూచనలు చేసారు.

## డ్రగ్స్ వాడకంపై యువతకు అవగాహన కార్యక్రమం

### సికేపల్లి ఎక్సైజ్ సిఐ ఫారూఖ్ ఆజం



**చెన్నేకొత్తపల్లి జూన్ 21 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆదివారము చెన్నేకొత్తపల్లి ఎక్సైజ్ సి ఐ ఫారూఖ్ ఆజం యువతకు డ్రగ్స్ , గంజాయి వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఇందులో భాగంగా యువతతో సీఐ ఫారూఖ్ ఆజం మాట్లాడుతూ ఈ డ్రగ్స్ పట్టణ ప్రాంతాలలో ఎక్కువగా వినియోగిస్తూ ఉంటారు. డ్రగ్స్ యువకులు ఎవరైనా వినియోగిస్తే ఆధునిక పరిజ్ఞానంతో వచ్చిన పరికరాలతో మూత్రము పరీక్ష చేస్తే పది రోజులు అయిన కూడా ఫలితాలు వస్తాయి . పాజిటివ్ ఫలితాలు వచ్చిన యువతకు బెయిల్ కూడాలేదు ,డ్రగ్స్,గంజాయిచాలాప్రమాదకరమైందిఅని యువతకుసూచించారు డ్రగ్స్ ఎవరైనా అమ్మకాలు జరిపిన , వినియోగించిన చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయి . డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్యం చెడిపోతుంది , బహిరంగప్రదేశాలలో మద్యం తాగడం, డ్రోన్ కెమెరాలతో నిఘా వేసి మద్యం ప్రియులనుఅదుపులోకితీసుకునికోర్టుకు పంపి చలానాలు కట్టించబడతాయని హెచ్చరించారు కార్యక్రమంలో స్థానిక ఎక్సైజ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు .

## హలో మాదిగ చలో ఈదుముడి కరపత్రాలు ఆవిష్కరణ

### - డిఎచ్ పిఎస్ అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు



**మడకశిర,జూన్ 21,మనంన్యూస్:** జులై 7న ఈదుముడి గ్రామంలో తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా హలో మాదిగ చలో ఈదుముడి కార్యక్రమం జయప్రదం చేసేదానిలో భాగంగా కరపత్రాలను ఆవిష్కరించినట్లు డిఎచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు తెలిపారు. ఆదివారం మడకశిర పాత్యహ్నంలోని అంబేద్కర్ సర్కిల్ లో ఆయనతో పాటు దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు ఎపి ముత్యాలు, వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి,ఎం ఆర్ పి ఎస్ ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి,తదితరులు కలసి కర పత్రాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ ఉద్యమానికి పురుడు పోసిన తల్లిని,పురోగతికి పునాది వేసిన కేంద్రాన్ని దైవంగా,పుణ్య క్షేత్రంగా భావించడం మన బాధ్యతనన్నారు. మాదిగ జాతికి కేంద్రబిందువైన ప్రకాశం జిల్లా,నాగులప్పల పాడు మండలం,ఈదుముడి గ్రామం నేడు ఒక పుణ్య క్షేత్రంగా మారబోతుందన్నారు. మాదిగల పుణ్య క్షేత్రానికి శంకుస్థాపన స్థాపన మహోత్స వానికి మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలు,ఎం ఆర్ పి ఎస్ నాయకులు,కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలనిహనుమంతు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాగౌరవఅధ్యక్షుడుఆలూరు గంగాధర్, తాలూకా అధ్యక్షుడు కృష్ణాపురం బాబు,తాలూకా కన్వీనర్ బేరిలా డేవిడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పలు కుంట నల్లప్ప,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప పాఠశాలలో ఘనంగా ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం

**బెలుగుప్ప జూన్ 21 మనంన్యూస్ :** ఇంటర్నేషనల్ యోగ డే ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెలుగుప్ప నందు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓగోవిందరాజులువెంకట ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు, రుద్రయ్య పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, గోపాల్ రెడ్డి పిడి, ఉపాధ్యాయులు గోవిందరెడ్డి, నాగరాజు, శ్రీని వాసులు, తదితరులు పాల్గొని సామూహికంగా విద్యార్థులతో కలసి యోగాసనాలుప్రాణాయామచేయించియోగ యొక్క విశిష్టతను, దాని వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించడం జరిగింది.



## ఎస్ఐఆర్ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేతల చురుకైన భాగస్వామ్యం



**లేపాక్షి, జూన్ 21, మనంన్యూస్:** హిందూపూర్ నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ టి.ఎన్. దీపిక ఆదేశాల మేరకు లేపాక్షి మండలంలోని బూత్ నంబర్-175 పరిధిలో నిర్వహించిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ సయ్యద్ నిసార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన సయ్యద్ నిసార్, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలనిసూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులులేకుండా ఉండేందుకు పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధికార ప్రతినిధి అంజన రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బిఎల్ఎ శ్యాం ప్రసాద్ రెడ్డి, మండల బూత్ కమిటీ అధ్యక్షులు సతీష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పన్న, అన్సర్,సయ్యద్ బాబాస్థానిక వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## అమరాపురంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### - ఎంపీడీఓ రామారావు



**అమరాపురం,జూన్ 21,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘననంగా నిర్వహించినట్లు ఎంపీడీఓ డి.రామారావు తెలిపారు. మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరాపురం నకు చెందిన యోగా గురువు నరేష్ పలు యోగాసనాలను ఛేహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 12వ అంతర్జాతీయ యోగాలో భాగంగా యోగాంధ్ర ద్వారా యోగాసనలలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. మనిషి ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతో ఉత్తమ మార్గం అన్నారు. ప్రతి ఒక్కరు దిన చర్యలో భాగంగా యోగాశనంను అలవాటు చేసుకుంటే మాత్రంవత్తిడిలకు దూరంగాఉండడంతో పాటు, ఆరోగ్యవంతమైన జీవితంసాధ్యమవుతుంద న్నారు. యోగా కేవలం వ్యాయ మం మాత్రమే కాదని సంపూర్ణఆరోగ్యానికి దివ్యఔసధమన్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీఓ ఎంఎల్ఎన్ మూర్తి, మం డలంలోని ఆదర్శ పాఠశాల,అంబేద్కర్ గురుకులం,కస్తూరిబా గాంధీ,అమరాపురం జిల్లా ఉన్నత పరిషత్పాఠశాలల అధ్యాపక బృందం ,విద్యార్థులు, పురప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## లేపాక్షి ఆలయ ప్రాంగణంలో కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం




**లేపాక్షి,జూన్ 21, మనంన్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజా యోగేష్ (సిఎ), అచ్యుత్ (సి ఎ), హరినాథ్ (గార్డెన్ బ్రాంచ్), రాము లేపాక్షి టెంపుల్ (ఎం టిస్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావుతో పాటు ఎంఈఓ, లేపాక్షి మెడికల్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎంపీడీఓ, పంచాయతీ సెక్రటరీ హాజరయ్యారు. నవోదయ గురుకుల పాఠశాల, కస్తూరిబా పాఠశాల, లోటస్, చిన్మయ, ఓరియంటల్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగ సాధన చేశారు. ఆరోగ్య పరిరక్షణలో యోగ ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ యోగాను తమజీవితంలో భాగంచేసుకోవాలనిసూచిం చారు. కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులు, అధికా రులు, సిబ్బంది పాల్గొన్న వారందరికీ శ్రీ దుర్గా వీరభద్ర అన్నదానసేవ ట్రస్ట్ఆధ్వర్యంలోఅల్పాహారం ఏర్పాటు చేశారు. యోగ కార్యక్రమం విజయవం తంగా నిర్వహించడంతోఆలయప్రాంగణం ఆధ్యా త్మిక, ఆరోగ్యకర వాతావరణంతో సందడిగా మారింది.



### చిరుతపులి కలకలం..

# నివాస ప్రాంతానికి సమీపంలో సంచారం

**కళ్యాణదుర్గం జూన్ 21 మనంన్యూస్ :** పట్టణంలోని రాయదుర్గం రోడ్డులో ఉన్న నగరవనం పార్క్ సమీపంలో చిరుతపులి సంచారం స్థానికుల్లో ఆందోళనకు గురిచేసింది. గర్ల్స్ హాస్టల్‌తో పాటు కాలనీకి ఆనుకుని ఉన్న కొండపై ఆదివారం సాయంత్రం చిరుతపులి కనిపించిందని స్థానికులు తెలిపారు. నివాస ప్రాంతానికి సమీపంలో





చిరుతపులి సంచరిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. విద్యార్థినులు, కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి చిరుతపులి ఆనవాళ్లను గుర్తించి, తగిన చర్యలు చేపట్టి ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# హిందూపురంలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 21:** హిందూపురం ఎంఆర్వో కార్యాలయ ఆవరణలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, అధికారులు, బ్రహ్మకుమారీస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాభ్యాసం చేశారు. కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన నిర్వహించగా, ముఖ్య అతిథులుగా న్యాయమూర్తి, వి. వెంకటేశ్వరరావు,సీఐ రాజగోపాల నాయుడు, రాజయోగిని,బి.కె. సుగంధ బి.కె. లీలా,బి.కె. హేమలత,బి.కె. కమల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ముఖ్యంగా రాజయోగ ధ్యానం మనస్సుకు ప్రశాంతతను అందించడమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సానుకూల ఆలోచనలకు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని వివరించారు. రాజయోగిని బి.కె. సుగంధ దిదీ మాట్లాడుతూ, యోగాను కేవలం శారీరక వ్యాయామంగా కాకుండా జీవన విధానంగా ఆచరించాలని సూచించారు. ప్రతిరోజూ కొంత సమయం ధ్యానానికి కేటాయించడం ద్వారా ఒత్తిడి, ఆందోళనలను అధిగమించి ఆనందమయ జీవితాన్ని గడపవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా యోగాలో విశేష సేవలు అందించిన పలువురిని సన్మానించారు. అనంతరం సమిష్టిగా యోగా ఆసనాలు, ప్రాణాయామం, రాజయోగ ధ్యాన సాధన నిర్వహించి అంతర్జాతీయ యోగా దినోత్సవ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. హిందూపురం పట్టణ ప్రజలు, అధికారులు, యువత, మహిళలు మరియు బ్రహ్మకుమారీస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.





# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవ

### ఎంపీడీఓ కార్యాలయంలో నేడు గ్రీవెన్స్ డే
### – ప్రజల వినతుల స్వీకరణ

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 21:** హిందూపురం రూరల్ మండల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హిందూపురం ఎంపీడీఓ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగనుంది. గ్రీవెన్స్ డే సందర్భంగా మండల ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, అభివృద్ధి, సంక్షేమ పథకాలు, తాగునీరు, రహదారులు, విద్యుత్, రెవెన్యూ తదితర సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సంబంధిత అధికారులకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులను పరిశీలించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేలా అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలను స్వీకరించాలని ఎమ్మెల్యే కార్యాలయం సూచించింది. హిందూపురం రూరల్ మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది.





# జీవన విధానంలో భాగమే యోగా

### – మండలగా అభివృద్ధి అధికారి విజయభాస్కర్, తహసిల్దార్ మునువెలు

రాయదుర్గం జూన్ 21 మనం న్యూస్,
మానవ జీవితంలో ఆరోగ్యంగా జీవించడానికి అలాగే శారీరక దృఢంగా మానసికంగా, అత్యంత ప్రశాంతంగా జీవించడానికి యోగా ముఖ్య సాధనమని మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ మరియు మండల తహసీల్దార్ మునువెలు అన్నారు. ఈ మేరకు ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున , పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు నాగభూషణం , యోగ ట్రైనర్ సుబ్బరాయుడు లెక్చరర్ ఇన్ కెమిస్ట్రీ మరియు ఫిజికల్ డైరెక్టర్ అశోక్ , మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు కేజీబీవీ ఎస్ఓ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు. సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా వృత్తితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల శారీరక పటుత్వం లభించి అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు . మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు యోగ సరైన పరిష్కారమని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సిహెచ్ఓ సిబ్బంది, ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది, కేజీబీవీ పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొమ్మనహాల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖాజాపురంలో గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న బీసీవై అధినేత బోడె రామచంద్ర యాదవ్

**గోరంట్ల జూన్ 21 మనం న్యూస్ :** గోరంట్ల మండలం మందలపల్లి పంచాయతీ పరిధిలోని ఖాజాపురం గ్రామానికి చెందిన శివశంకర్ కుమారుడు బీసీవై పార్టీ యువ నాయకుడు శివకుమార్ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా శివకుమార్ కుటుంబ సభ్యులు బోడె రామచంద్ర యాదవ్‌కు ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్ర యాదవ్, శివకుమార్ దంపతులను ఆశీర్వదిస్తూ కొత్త ఇంటిలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి యువత చేస్తున్న కృషిని అభినందించిన ఆయన, సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొని ప్రజలకు సేవ చేయాలని సూచించారు. బోడె రామచంద్ర యాదవ్ రాకతో ఖాజాపురం గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. తదనంతరం శివకుమార్ కుటుంబ సభ్యులు రామచంద్ర యాదవును పూలమాలతో సత్కరించి శాలువులతో ఘనంగా సత్కరించారు.





# డబుల్ రిజిస్ట్రేషన్‌తో దళితుల స్థలం కబ్జా



డబుల్ రెజిస్టేషన్ చేసి దళితుల స్థలంలో నిర్మంచిన ఇల్లు. అక్రమనకు గురైన స్థలం

- తండ్రి తర్వాత రిజిస్ట్రేషన్ చేయించిన కొడుకు
- రెండో రిజిస్ట్రేషన్‌లో ప్రభుత్వ టీచర్ ఎంట్రీ
- మూడో రిజిస్ట్రేషన్ తో బేతంచేర్ల మహిళకు టోకరా వేసిన వ్యాపారి
- రూ.4.2 లక్షలకు రికార్డు తారుమారు చేసిన గలీజ్ గజిని
- పామిడి సబ్ రిజస్ట్రారు కార్యాలయం అక్రమాలపై అధికారుల మౌనం

**అనంతపురం జూన్ 21 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా పామిడి సబ్ రిజస్ట్రార్ కార్యాలయంలో గతంలో జరిగిన అక్రమాలు ఒక్కక్కటి బయటకు వస్తున్నాయి. 2001లో పామిడి సర్వే నంబర్ 469,470,471,491లో దళితులకు రిజిస్ట్రేషన్ అయిన స్థలాన్ని డబుల్ రెగిస్ట్రేషన్ తో ఇతరులకు విక్రయించారు. మొదట తండ్రి దళితులకు రిజిస్ట్రేషన్ చేశాడు. కొడుకు సాక్షి గ ఉన్నాడు. సాక్షిగా ఉన్న కొడుకే 2023 లో తిరిగి వేరే వాళ్ళకి రిజిస్ట్రేషన్ చేశాడు. కొడుకు కి ప్రభుత్వ టీచర్ జతకట్టారు. మొదటి రిజిస్ట్రేషన్ ఈసీ గోల్ మాల్ చేసినందుకు పామిడి కి చెందిన గలిజ్ గజిని 4.2 లక్షలు తిన్నట్లు ఆరోపణలు


Date- 4/5/26
Anantapur

వస్తున్నాయి. డబుల్ రేజిస్ట్రేషన్ చేసుకున్న వ్యాపారి బెతంచేర్ల మహిళలకు విక్రయించారు. దళితుల స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా డబుల్ రేజిస్టేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధితులు రిజిస్ట్రేషన్ శాఖ డిఐ జి, జిల్లా రిజస్ట్రార్ కు ఫిర్యాదు చేశారు. అయితే అక్రమాలకు పాల్పడి డబుల్ రెజిస్ట్రేషన్ చేసిన ఉద్యోగులను డి ఐ జి, జిల్లా రిజస్ట్రార్ వెనకేసుకు రావడం తోపాటు కాపాడుతున్నారని బాధిత దళితుల వాపోతున్నారు. పూర్తి వివరాలతో త్వరలో మరొక కథనం.

# అర్.డి.టి స్టేడియంలో యోగా దినోత్సవం

### ఉప్పరపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహణ



**అనంతపురం జూన్ 21 మనంన్యూస్ :** ఉప్పర పల్లి గ్రామ పంచాయతీ పరిధి లో ఉన్న అర్‌డిటి గ్రౌండ్ ( స్టేడియం)లో 12వ అంతర్జాతీయ యోగ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు,ఆరోగ్య సిబ్బంది,క్రీడాకారులు,లోకల్ లీడర్ లు, క్రీడాకారుల తల్లి దండ్రులు, మానేజ్మెంట్, సెక్రటరీ పంగల్ రోడ్ మిత్ర బృందం తదితరులుతో యోగ కార్యక్రమం నిర్వహిం చదమైనది. యోగలో పాల్గొన్న వారికి యోగ ట్రైనర్ పలు రకాల ఆసనాలు వారితో వేయించడం జరిగింది.ఈ విధంగా గ్రామ ప్రజలు కూడ రోజూ ఇలా ఒక గంట కేటాయించి యోగ చేస్తే మీకు ఎలాంటి అనారోగ్య సమస్య లు కానీ ఇతర సమస్యలు కానీ రావు అని తెలపదమైనది, అదే విధంగా మీకు సమయం దొరికినప్పుడు ఈ విధంగా యోగ చేస్తే మంచి ఆరోగ్యకరంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు డిడిఓ యోగనంద రెడ్డి, ఎంపిడిఓ దివాకర్ ,పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, ఎంపీటీసీ సభ్యులు రామలక్ష్మమ్మ,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యోగ ట్రైనర్ బాల నల్లప్ప, పంచాయతీ సిబ్బంది, క్షేత్రా సహాయకులు నరేష,ఆపరేటర్ శివ,గ్రామ ప్రజలు జగదీశ్, బాలరాజు, రామ్ గోపాల్, నాగార్జున , ఉపాధి కూలీలు నారాయణ స్వామి,రంగయ్య, ప్రభాకర్ రెడ్డి, కృష్ణయ్య, రమణమ్మ, లక్ష్మి దేవి, తదితరులు పాల్గొన్నారు.




# సిద్దనకుంట శ్రీ సిద్దేశ్వర కాలభైరవేశ్వర స్వామిల దర్శనం

### - చైర్మన్ లక్ష్మీనారాయణ డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లకు ఘన సన్మానం



**మడకశిర,జూన్ 21,మనంన్యూస్:** కర్ణాటక రాష్ట్రం, తుమకూరు జిల్లా, సిరా తాలూకా,బర గూరు వద్ద గల సిద్ధనకుంటే గ్రామంలో వెలసిన యాదవుల ఇంటి ఇలవేల్పు శ్రీ సిద్దేశ్వర స్వామి, శ్రీ కాలభైరవేశ్వర స్వామిలను ఆదివారం ఏపీ రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణ,రాష్ట్ర బాలలహక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాసమూర్తి తదితరులు దర్శించుకున్నారు. నూతనంగా నిర్మించిన దేవాలయం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా దేవాలయంనకుసంబందించినమడకశిర ప్రాంత యాదవ సోదరులు ప్రత్యేక ఆహ్వానం మేరకు చైర్మన్ తో పాటు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్‌డి.శ్రీనివాసమూర్తి కలసి సిద్ధనకుంటే గ్రామంలో నిర్వహించిన జాతర మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవస్థానములు అభివృద్ధి కమిటి నిర్వాహకులు, యాదవ సోదరులు వారికి శాలువా కప్పి,పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐ డైరెక్టర్ రామకృష్ణ,రోళ్ళ సింగిల్ విండో అధ్యక్షుడు దాసరెడ్డి, టిడిపి రొళ్ల మండల కన్వీనర్‌జికెఈరన్న,అగలి మండల కన్వీనర్ మధుడి తిప్పేస్వామి,తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# లంచం ఇస్తేనే భూ సర్వే?

- లంచావతారం ఎత్తి రైతుల రక్తం తాగుతున్న జలగం ఆ సర్వేయర్
- జాయింట్ ఎల్‌పీఎం రైతులకుతప్పని తిప్పలు
- పాస్‌బుక్‌కు రూ.2 వేల వసూలు చేస్తున్నారని సర్వేయర్లపై ఆరోపణలు




**డి.హీరేహాళ్ జూన్ 21 మనంన్యూస్** : మండలంలోని మల్పనగుడి గ్రామంలో రీ-సర్వే జరిగిన భూముల జాయింట్ ఖాతాల తొలగింపు విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే కోసం ప్రభుత్వ చలానాలు చెల్లించినప్పటికీ, ప్రతి పాస్‌బుక్‌కు రూ. 2 వేల చొప్పున నగదు ఇవ్వాలని సర్వేయర్లు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు చెల్లించకపోతే జాయింట్ ఖాతాల తొలగింపు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం లేదని రైతులు పేర్కొన్నారు. ఇప్పటికే పంట నష్టాలు, అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్న చిన్న, సన్నకారు రైతులపై ఇది అదనపు భారం అవుతోందన్నారు. నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తమసమస్యలను పట్టించుకోవడంలేదనివాపోయారు.ఈవిషయంపై తహసీల్దార్ సాకే శ్రీనివాసులను వివరణ కోరగా, రైతుల ఫిర్యాదులపై విచారణ జరిపి వాస్తవాలు నిర్ధారించినఅనంతరం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సమస్యలను వెం టనేపరిష్కరించిజాయింట్ ఖాతాల తొలగింపు ప్రక్రి యనువేగవంతంచేయాలనిగ్రామ రైతులు కోరారు.

# వచ్చామా చేశామా వెళ్ళమా చేయాలంటే చేయాలి అంతే

- తూతూమంత్రంగా అంతర్జాతీయ,యోగా దినోత్సవం
- అందుబాటులో లేని ప్రభుత్వ పాఠశాలల పీఈటీలు
- ప్రభుత్వ కార్యక్రమాలకు కనీస సమాచారం కూడా మీడియాకు అందని వైనం
- అధికారుల గైర్హాజరుపై తీవ్ర విమర్శలు



**కూడేరు జూన్ 21మనంన్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరుమండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం తీవ్ర విమర్శలకు దారి తీసింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారికుల్లాయి స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పలు పాఠశాల ఉపాధ్యాయులు హాజరు కాలేకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా స్థానిక ప్రభుత్వ అధికారులు ఎవరూ పాల్గొనకపోవడం గమనార్హం. కేవలం బయట వ్యక్తులతోనే ఈ యోగా దినోత్సవాన్నికానిచ్చేశారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమంలో ప్రజలను, అధికారులను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాల్సి ఉంది.అయితే, దీనిని సాకుగా చూపిస్తూ అధికారులు తమ బాధ్యతను పూర్తిగా ప్రజలపైకి నెట్టేశారు.కనీసం ఏయే శాఖ అధికారులుఈ కార్యక్రమంలో పాల్గొం టున్నారనే కనీస సమాచారాన్ని కూడా ముందస్తుగా మీడియా ప్రతినిధులకుతెలియ జేయలేదు. ఇదే కాదు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారికంగా జరిగే ప్రభుత్వం ప్రోగ్రాములు కూడా విలేకరులకు ముందస్తు సమాచారం ఇవ్వలేకపోతున్నారని పాత్రికేయ మిత్రులు కూడా ఆయుర్వేదన చెందు తున్నారు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరుచేస్తూ,అంతర్జాతీయ ప్రాధాన్యత కలిగిన యోగా దినోత్సవాన్ని కేవలం ఒకఫార్మాలిటీగా, తూతూ మంత్రంగా ముగించడంపైమండల ప్రజలు మరియుప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..బాధ్యతారాహిత్యంగా వ్యవహ రించిన అధికారులపైఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కూటిమి ప్రభుత్వనాయకులుడిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి డిప్యూటీఎంపీటీవో జిల్లా భాష, ఏపీవో పోలేరయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ చోళసముద్రంమురళి,బాటావెంకటేశులు, కొత్తపల్లి బొమ్మయ్య, గొల్ల వెంకటేశులు, అరవకూర్ పుట్టా నరేష్, మాజీ సర్పంచ్ భర్త చిన్న ఈశ్వరయ్య విద్యార్థులు, పాల్గొన్నారు..ఎంపీడీవో కుల్లాయి స్వామి వివరణ.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారంగా ప్రతి ఒక్కరూ అధికారులు యోగా దినోత్సవం వేడుకలో పాల్గొనాల్సి ఉండగా. బాధ్యతారాహితంగా యోగా కార్యక్రమానికిహాజరుకాకుండా, కార్యక్రమానికి రాణి వారిపై నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవడానికి జాబితాను సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. విధుల్లో అలసత్వానికి ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని గైరాజరైన అధికారులకు సోకజ్ నోటీసులు జారీ చేసి ఉన్నత అధికారులకు నివేదిక పంపుతామని ఆయన విలేకరులకు తెలియజేశారు..







## మెకానిక్ దుకాణం మందు మరమ్మతుల కోసం ఉంచిన ద్విచక్ర వాహనాల చక్రాలు చోరీ

-బాధితుడు పోలీసులకు ఫిర్యాదు

**కుందుర్పి జూన్ 21 మనంన్యూస్:** మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని అపిలేపల్లిలో గ్రామంలో దుకాణం ద్విచక్ర వాహనం చక్రాలను పోరి చేసిన సంఘటన జరిగింది.బాదితుడు , పోలీసులు తెలిపిన వివరాల ఇలా, ఆ గ్రామ శివారులో కుందుర్పి రోడ్డులో మెకానిక్ షాపు దుకాణం వెలిసింది. ఈ క్రమంలోనే ఈ దుకాణం ముందు ఇటుకుల ప్రహరీ స్థలములో రిపేరుకు వచ్చిన ఆరు ద్విచక్ర వాహనాలను మెకానిక్ నిల్వవుంచిన, ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనాలు రెండు టైర్లు టూబులును, సిటీ 100 టైర్లు, ఫ్యాషన్ ప్రో టైర్లు ఇలా నాలుగు ద్విచక్రాలు వాహనాలవి చోరీ చేసిన సంఘటన ఆదివారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. నాలుగు వాహనాలు ముందు, వెనుక టైర్లు టూబులు , సామాన్లు ను గల్లంతు కాగా, సుమారు రూ,20,000 నష్టం వాటిలినట్టు ఫిర్యాదులో బాధిత మెకానిక్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో అయితే నేను షాప్ ను తెరవగా , నా దుకాణం ముందు నిల్వవుంచిన వాహనాల చక్రాలు టైర్లు సామాన్లు చోరీ చేసినట్లు చూసి అవాక్కయనని తెలిపారు. దింతో బాధితుడు నిత్యం ప్రేమించే కార్మికుడు వాహనాలు టైరులు సామానులు చోరికాగా ఆందోళన వ్యక్తం చేశారు. కాగా పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పోలీస్ అధికారికి తన దుకాణం మందు రిపేరికి వచ్చిన వాహనాలు నాలుగు చక్రాల టైర్లు ను గుర్తుతెలియని చోరీ దారులు చోరిచేసారని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి చోరి జరిగిన తీరును పరిశీలించారు. పోలీస్ అధికారి వారి దర్యాప్తులో భవిష్యత్తులో ఎక్కడైనా ఈ చోరీ ఘటన ఫత్త పడితే తనకు అప్పజెప్పేలా న్యాయం చేయాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**హిందూపురం (మనం న్యూస్) జూన్ 21:** స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో బాధితులకు సిఎంఆర్యఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నియోజకవర్గ వ్యాప్తంగా 31 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షల విలువైన మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పిఏలు శ్రీనివాస రావు, వీరయ్య, బాలాజీ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాను దైనందిన జీవితంలో అలవర్చుకోవాలి

– అదనపు జిల్లా న్యాయమూర్తి వెంకటేశ్వరరావు

**హిందూపురం మనంన్యూస్ జూన్ 21:**ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను అలవర్చుకోవాలని అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక న్యాయస్థానం ఆవరణలో యోగా గురువు నేతృత్వంలో ఏడీజే తోపాటు జూనియర్ సివిల్ న్యాయమూర్తులు నిఖిల్ రెడ్డి, లలితా లక్ష్మి



హారిక కోట, న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బంది యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా యోగా గురువు జీవితంలో యోగాసనాలు ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా అదనపు జిల్లా న్యాయమూర్తి యోగాను దైనందిన జీవితంలో అలవర్చుకోవాలి తెలిపారు. భవిష్యత్తు తరాలకు విలువైన ఆస్తుల కంటే సురక్షితమైన ఆరోగ్యాన్ని అందించాలని, అది యోగా ద్వారానే సాధ్యమవుతుందన్నారు. అనంతరం బార్ సోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ ఆధ్వర్యంలో యోగా గురువును న్యాయమూర్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బంది, లోక్ అదాలత్ పి.ఎల్.విలు పాల్గొన్నారు.



# పుట్టపర్తిలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

### -యోగతో ఆరోగ్యం - యోగతో ఆనందం
### -జిల్లా కలెక్టర్ ఎం. శ్యాంప్రసాద్

**పుట్టపర్తి, జూన్ 21 మనంన్యూస్ :** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని విద్యాగిరి ఆర్చ్ వద్ద ఆదివారం ఉదయం నిర్వహించిన యోగాంధ్ర--2026 కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ ఎం. శ్యాంప్రసాద్ ఐ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, యోగా గురువులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు





పెద్ద ఎత్తున పాల్గొని యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన అపూర్వమైన జీవన విధానమని పేర్కొన్నారు. యోగ కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా శారీరక, మానసిక, భావోద్వేగ సమతుల్యతను పెంపొందించే సమగ్ర ఆరోగ్య సాధనమని తెలిపారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలను అధిగమించేందుకు యోగ అత్యంత ప్రభావవంతమైన మార్గమని చెప్పారు.ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని యోగకు కేటాయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యోగ ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు సానుకూల దృక్పథం అలవడుతుందని ఆయన వివరించారు.

## రామాలయంలో అలరింపజేసిన శ్రీరామభజన సంకీర్తనలు

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 21:** హిందూపురం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురం లో వెలసిన శ్రీ రామాలయంలో గత కొన్ని ఏళ్ల నుండి ప్రతి ఆదివారం లోక కళ్యాణార్థం వర్షాలు సమృద్ధిగా కురిసి పంట పొలాలు పచ్చగా ఉంటూ ఇటు రైతులు అటు ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఆదివారం శ్రీ రామాలయంలో నిర్వహిస్తున్న శ్రీరామ భజన సంకీర్తనలు పలువురిని అలరింపచేస్తున్నాయి. లక్ష్మీపురము వెలసిన శ్రీరామాలయంలో గత కొన్ని ఏళ్ల క్రితం సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలు ప్రతిష్టించారు.ఈ సీతారామాలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరజిల్లుతుంది . ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత కొన్ని ఏళ్లుగా ఆలయంలో నిత్య పూజలతో పాటు పండుగ పబ్బాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఇదేవిధంగా ప్రతి ఆదివారం పట్టణ గ్రామీణ ప్రాంతాలకు చెందిన శ్రీరామ భక్త బృందం శ్రీరామ నామస్మరణంతో భజన సంకీర్తనలు పాడుతున్నారు. సంగీత వాయిద్యాలతో శ్రీరామ భక్త బృందం సభ్యులు తమ గాన స్వరం తో శ్రీరామనామంతోభజన సంకీర్తనలు పాడుతూ పలువురిని అలరింపచేస్తున్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక చింతన ప్రజల్లో భక్తి భావాలు పెంపొందించడానికి ప్రతి ఆదివారం ఆలయంలో



ప్రత్యేక పూజలు.శ్రీరామ భజన సంకీర్తన లు ఎంతగానో దోహదపడతాయని చెప్పవచ్చు. ప్రతి ఆదివారం భజన బృందం సభ్యులకు. ఇతర పేదలకు ఉదయం అల్పాహారం. మధ్యాహ్నం భోజన వసతి కల్పించి తమ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు.ఉమ్మడి అనంతపూర్ జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా హిందూపురం పరిధిలోని లక్ష్మీపురం ప్రాంతంలోని శ్రీ రామాలయంలో ప్రతి ఆదివారం శ్రీరామ భజన సంకీర్తనలు.భోజన సౌకర్యం కల్పించడం అభినందినీయమని పలువురు పేర్కొంటున్నారు.

## గూగూడు బ్రహ్మోత్సవాలకు పోటెత్తిన భక్తజనం

**నార్పల జూన్ 21 మనం న్యూస్ :** గూగూడు కుళ్లాయిస్వామి మొహరం బ్రహ్మోత్సవాలకు భక్తాదులు ఆదివారం పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడం వల్ల భక్తాదులు ద్విచక్ర వాహనాల్లోనూ, నాలుగు చక్రాల వాహనాలతో పాటు కాలినడకన గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలకు ఆదివారం భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల సన్నద్ధతపై సమీక్షలు జరిపిన అధికారులు భక్తాదుల రాకను ఆదివారం అంచనా వేయడంలో విఫలం చెందారు. ఆలయ సమీపంలో మరియు క్యూ లైన్ లోను కొద్దిసేపు తోపులాట జరగడంతో భక్తాదులు ముఖ్యంగా మహిళలు ఇబ్బంది పడ్డారు. తోపులాట వద్ద ప్రాణహాని జరిగితే





బాధ్యత ఎవరిదని సందేహాలు నుంచి వస్తున్నాయి. అధికారులు కానీ ఆలయ కమిటీ సభ్యులు గానీ క్యూలైన్ నిర్వహణ వద్ద కనిపించలేదని భక్తాదుల నుండి విమర్శలు వచ్చాయి. కుల్లాయి స్వామికి సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు నిత్య పూజ నివేదన సమర్పించారు. భక్తాదులు కుల్లాయి స్వామికి చక్కెర, ఇతర ముడుపులు చెల్లించుకొని, ఆంజనేయ స్వామికి పూజా కార్యక్రమాలను భక్తాదులు నిర్వహించారు. గూగూడు బ్రహ్మోత్సవాలకు భక్తాదులు ఆదివారం పోటెత్తడంతో మండల కేంద్రంలో కూడా వాహనాల రద్దీ పెరిగిపోయింది.నేడు ఐదవ సరిగద్దు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఐదవ సరిగెత్తు దినమని అర్చకులు వెల్లడించారు. ముస్లిం సోదరులతో పాటు ఇతరులు ఫకీర్లు అవుతారని కుల్లాయి స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను వారు నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. పోలీస్ బందోబస్తు మరింత పెంచాలని క్యూ లైన్ లో భక్తాదుల ఇబ్బందులను తొలగించాలని భక్తాదులు కోరుతున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**-10 నిమిషాల యోగా - ఆరోగ్యం, ఏకాగ్రత సిద్ధిస్తాయి**
**- వ్యాయామ ఉపాధ్యాయురాలు రేణుక ఆధ్వర్యంలో యోగాసనాలు.**



కుందుర్పి జూన్ 21, మనం న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యెగా కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వ్యాయామ ఉపాధ్యాయురాలు రేణుక వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ యోగాసనాలు వేశారు. తద్వారా సూర్యనమస్కారాలు, తాడాసనం, భుజంగాసనం, వృక్షాసనం వంటి ఆసనాలతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.సి. తిమ్మప్ప మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కనీసం 10 నిమిషాలు యోగాసనాలు వేస్తూ యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగా వల్ల ఏకాగ్రత పెరుగుతుందన్నారు, మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందని, విద్యార్థుల చదువుపై దృష్టి మెరుగుపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా యెగాసనాలును వేసి యోగా ప్రాముఖ్యత రాఖీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న, పరమేశ్వర్, శివప్రసాద్, జయశ్రీ, అనసూయమ్మ, స్వరూపరాణి, స్కూల్ కమిటీ ఛైర్మెన్ మారుతి పద్మక్క, డీలర్ ఓబులేష్ చిరంజీవి, సోషల్ మీడియా ప్రతినిధి ,అల్తాఫ్, మహాదేవ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి తప్పిన పెను ప్రమాదం

**- కాన్వాయిని ఢీకొట్టిన టిప్పర్..**
**- సురక్షితంగా బయటపడ్డ శ్రీధర్ రెడ్డి**
**- ఆరుగురికి గాయాలు**

**బుక్కపట్నం, జూన్ 21 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారిపల్లి సమీపంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కాన్వాయికి రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ వివాహ కార్యక్రమానికి మూడు వాహనాల కాన్వాయితో వెళ్తున్న సమయంలో కాన్వాయిలోని స్కార్పియో వాహనాన్ని టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కార్పియోలో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలు కాగా, మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సురక్షితంగా బయటపడటంతో



ఆయన అనుచరులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన శ్రీధర్ రెడ్డి క్షతగాత్రులను వెంటనే సత్యసాయి ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు. గాయపడిన వారికి ప్రస్తుతం వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.





## ఏపీడబ్ల్యూజేఎఫ్ శింగనమల మండలం నూతన కమిటీ ఎన్నిక

**శింగనమల జూన్ 21 మనం న్యూస్:** శింగనమల లోని దర్గా కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ సింగనమల మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులుషఫీ ఉల్లా రేపటి రామాంజనేయులు , డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా నాయకులు డాక్టర్ ఆర్కే సూర్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అధ్యక్షతన నిర్వహించారు అనంతరం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవాధ్యక్షులు సాక్షి మునెప్ప , మండల అధ్యక్షులు పేట ఆదినారాయణ ప్రజాశక్తి , ఉపాధ్యక్షులు సాంబశివుడు ఎం టు ఎమ్ న్యూస్, ఉపాధ్యక్షులు వరికూటి శంకర్ విశాలాంధ్ర, సూర్య చంద్ర రెడ్డి అనంత ఫోకస్, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ సూర్య రిపోర్టర్, కోశాధికారి ముత్యాలు అనంత ప్రభ, సహాయ కార్యదర్శి పెద్దన్న వైయస్సార్ టీవీ, నాగ శేషు జన సూర్య, ఓబులేసు మనం, సభ్యులు గా బాలరాజు 6టీవీ.నాగేష్ ఆంధ్రజ్యోతి, నరేష్ 99 టీవీ, ఆంజనేయులు సీమ స్వర్ణం, హరి నిఘా టీవీ, శివమూర్తి, చంద్రమోహన్ టీవీ జయకృష్ణ టెన్ టీవీ, నాగేశ్వరరావు అనంత ప్రభ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే ఏకైక మార్గమని ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఉ్యాఔజీఖీ) జిల్లా కార్యదర్శి రేపటి రామాంజనేయులు పేర్కొన్నారు. సింగనమలలో నిర్వహించిన జర్నలిస్టుల




సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ప్రభుత్వం స్పందించేలా సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ఐక్యతతో ముందుకు సాగితేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సానుకూల దృష్టితో వ్యవహరించాలని ఆయన కోరారు. వృత్తిపరమైన భద్రత, సంక్షేమ పథకాల అమలు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని రేపటి రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్బులు జె ఎఫ్ జిల్లా నాయకులు అనిల్ రెడ్డి డబ్ల్యుజెఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు రవి గౌరవాధ్యక్షులు కేశవ నాయుడు. మురళి, వెంకటేష్ మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి రోడ్డుకు మర్మత్తులైన చేయండి మహాప్రభు

**-మెకలిలోతు గుంతలు, ఆపై నీరు నిల్వతో రోడ్డు నీటిమయం**
**-పాదచారులు సైతం సంచరించ లేని విధంగా అవస్థలు**
**-తీవ్ర ఇక్కట్లలలోఆ గ్రామ లు ప్రజలు**

**కుందుర్పి జూన్, 20 మనంన్యూస్ :** బొమ్మజ్జపల్లి ,బి, కొత్తూరు గ్రామాల మట్టి రోడ్డు అధ్వానంగా తయారైందని,ఈ రోడ్డుకు కనీసం మట్టి మర్మత్తులైన చేయండి మహాప్రభుని ఆ గ్రామస్తులు అధికారులును వేడుకొంటున్నారు. మండల పరిధిలోని కుందుర్పి నుంచి బొమ్మ జ్జపల్లి,బి.కొత్తూరు గ్రామాలకు పాదచారులు



సంచరించడా నికి వీలులేని విధంగా ఇబ్బందిగా మారింది ,ఇకనైన తమకు తారు రోడ్డు వేయక పోయిన సరే కనీసం మట్టివేసేలా మర్మమత్తులు చేసేలా చర్యలు తీసుకోవాలని మహప్రభుఅని అధికారులును ఆయా గ్రామస్థులు శరణు శరణు అంటు వేడుకొంటున్నారు. ఈ రోడ్డు అంతయు గుంతల మయం ,మెకలి లోతున నీరు నీల్వతో రోడ్డు మరింత అధ్వాన్నంగా తయారైందని జనులు ఆందోళన చెందుతున్నారు. దింతో పలు ఏళ్ళుగా ప్రజలు తీవ్ర ఇక్కట్లుతప్పలేదని మదన పడుతున్నారు. ఈ రోడ్డు దుస్థితిని పట్టించుకొనే వారు లేరుఆ గ్రామస్తులు చెబుతున్నారు. ఈరహదారిలో ఆరు కిలోమీటర్ల దూరం ప్రయాణం ప్రజలుకు ద్విచక్ర వాహనం రహదా రులో చేయలాంటే నరకయాతన తప్పదుమరి . తరచు ఈ రోడ్డులో వాహనాలు రాకపోకలు అదుపు తప్పి ప్రమాదాలు చోటు చేసుకున్నాయి దాఖలు అనేకం ఉన్నాయి అని బి,కొత్తూరు గ్రామం వాసులు మహిళలును మనం సినీయర్ జర్నలిస్ట్ తో వాపోయారు. ఇంతక మునుపు ఓ ప్రైవెట్ బస్సు వాహనం ఈ రోడ్డు పైన సంచరించేది.రోడ్డు సౌకర్యం సరిలేక ఆటోలు సైతం బస్సు ,లు రావు . ఎవ్వరికైన అనారోగ్యంతో బాధపడుతున్న వైద్యచికిత్స కోసం వైద్యశాలకు సంచరిం చడానికి పరిస్థితి వర్ణణాతీతంగా నెలకొంది పౌరులు విద్యావంతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు,పాలకులు , ప్రజాప్రతి నిధులు పాడైన రోడ్డు మర్మతులు పైన దృష్టి సారించివారు లేక పోగా ఆయ గ్రామ ప్రజలు విసుగు చెందుతున్నారు. స్వాతంత్ర్యం సిద్దించి నేటికీ ఏడు దశాబ్దాల గడిచి వెళ్లిన నేటికి మాగ్రామానికి రహదారులు అభివృద్ధికి నోచుకోనలేక కుంటపడినదని చెప్పడాని ఈ బి.కొత్తూరు. కుందుర్పి రోడ్డు తార్కాణం అని చెప్పారు. మన కళ్యాణ దుర్గం శాసనసభ్యులు, అమిలినేని సురేంద్రబాబు వారు ఈ రోడ్డు మర్మత్తులుకు చర్యలు తీసుకోవాలని ఆయ గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఇకనైనా పాలకులు సంబందిత అధికారులు స్పందించి వెంటనే కుందుర్పి-బి, కొత్తూరు కు తారు రోడ్లు కాకపోయిన, ప్రత్యామ్నాయంగా కనీసం మట్టి రోడ్డుకు మట్టివేసేలా మర్మమత్తులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయం పైన యం,పి,డి,ఓ, లక్ష్మీ శంకర్ ను మనం జర్నలిస్టు చరవాణిలో వివరణ కోరగా అధికారులుతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడులు



**- 22మంది అరెస్ట్ రూ.2,06,400 లక్షల నగదు స్వాదినం**
**- 13 ద్విచక్ర వాహనాలు, 21 సెల్‌ఫోన్లు స్వాధీనం**

**తనకల్లు, జూన్21 మనంన్యూస్:** జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కదిరి డీఎస్పీ శివ నారాయణస్వామి పర్యవేక్షణలో కదిరి సబ్‌డివిజన్ పరిధిలో పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా నిర్వహిస్తున్నారు.
ఈ క్రమంలో ఆదివారం కదిరి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర , తనకల్లు, నల్లచెరువు ఎస్ఐలు దిలీప్ కుమార్, మక్బుల్, పోలీసు సిబ్బందితో కలిసి తనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్రమ కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం కదిరి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర , తనకల్లు, నల్లచెరువు ఎస్ఐలు దిలీప్ కుమార్, మక్బుల్ మరియు పోలీసు సిబ్బందితో కలిసి తనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తికోట గ్రామ శివారులో నిర్వహిస్తున్న అక్రమ జూద స్థావరంపై ఆకస్మిక మెరుపు దాడి నిర్వహించారు. పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కదిరి డీఎస్పీ శివ నారాయణస్వామి తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి మేరకు తమ ప్రాంతాల్లో జూదం, బెట్టింగ్‌లు లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని డీఎస్పీ శివ నారాయణస్వామి విజ్ఞప్తి చేశారు. గ్రామ శివారులో నిర్వహిస్తున్న అక్రమ జూద స్థావరంపై ఆకస్మిక మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 22 మంది వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి రూ.2,06,400 లక్షల నగదు, 13 మోటార్ సైకిళ్లు మరియు 21 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి తెలిపారు. పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కదిరి డీఎస్పీ శివ నారాయణస్వామి తెలిపారు.

**అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం..**

అక్రమ జూదం, బెట్టింగ్‌లు, మట్కా, గుట్కా విక్రయాలు మరియు ఇతర



చట్టవ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు.

**ప్రజలకు విజ్ఞప్తి...**

తమ ప్రాంతాల్లో జూదం, బెట్టింగ్‌లు లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# రెండేళ్లలో రాయదుర్గానికి రూ.1043 కోట్ల నిధులు తెచ్చాం



### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం జూన్ 21 మనం న్యూస్ :** రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నా... ఈ రెండేళ్ల కాలంలో రాయదుర్గం అభివృద్ధికి అత్యధికంగా రూ.1043 కోట్ల నిధులు తేవటం జరిగిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రులు, ఉన్నతాధికారుల వద్దకు తాను పదేపదే వెళ్లి ఈ ప్రాంత ప్రజల కష్టాలు, సమస్యలను విన్నవించడంతోనే ఇంత భారీ ఎత్తున నిధులు మంజూరయ్యాయని తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాయదుర్గంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి వేగం పుంజుకుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి, సంక్షేమం మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున అమలవుతోందన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళు తున్నామని తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు కొత్త ప్రాజెక్టులకు కూడా నిధులు తీసుకువచ్చామని ఎమ్మెల్యే వెల్లడించారు. గత టిడిపి ప్రభుత్వంలో రూ.968 కోట్ల వ్యయంతో ప్రారంభించి 30 శాతం వరకు పూర్తయిన జీడిపల్లి బి బైరవాణితిప్ప ప్రాజెక్టు పనులను వైకాపా ప్రభుత్వం ఐదేళ్లు నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి పాలనలో వీటిని పునః ప్రారంభించి పనుల్లో వేగం పెంచామన్నారు. 2028 జూన్ నాటికి పనులను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. ఈ రెండేళ్లలో సాగునీరు, తాగునీటి పథకాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.390 కోట్ల వ్యయంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించే పథకాన్ని మూడు నెలల్లో ప్రారంభించబోతున్నట్లు వివరించారు. అలాగే అమృత్ బి2 పథకం కింద రాయదుర్గం పట్టణంలో రూ.78 కోట్ల వ్యయంతో ప్రతి ఇంటికి రక్షిత తాగునీటిని ఇవ్వడంతో పాటు అదనంగా 6200 కుళాయి కనెక్షన్లు ఇచ్చే పనులను జూన్ 24న ప్రారంభించబోతున్నామన్నారు. నియోజకవర్గంలో రాబోయే 20 సంవత్సరాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండింటిని రూపొందించామన్నారు. సాగునీటి అవసరాల కోసం రూపొందించిన మాల్యం బ్రాంచ్ కెనాల్ పనులకు రూ.112 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. అలాగే ఆవులదట్ల బ్రాంచ్ కెనాల్ పనులకు కూడా త్వరలో నిధులు మంజూరు చేయించుకుంటామన్నారు. తద్వారా నియోజకవర్గం లో అదనంగా 27వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. జీడిపల్లి-బిటిపి పథకం ద్వారా మరో 10 నుండి 12 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజల రవాణా సౌకర్యార్థం రాయదుర్గం బిఅనంతపురం ప్రధాన జాతీయ రహదారిపై రూ.46 కోట్ల వ్యయంతో అర్ధాంతరంగా ఆగిన రైల్వే వంతెనను పూర్తి చేయించబోతున్నామన్నారు. చేయించామన్నారు. అలాగే కనేకల్ నుండి మాల్యం, కలేకుర్తి ప్రాంతాలకు రూ.64 కోట్ల వ్యయంతో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా నిధులు మంజూరు చేయించామన్నారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ. 150కోట్లు వివిధ రహదారుల అభివృద్ధి, మరమ్మతు పనులకు మంజూరు చేయించగా, అందులో గుండ్లపల్లి-బళ్లారి, రాయదుర్గం-బళ్లారి రహదారి పనులకు రూ.12 కోట్లు కేటాయించామన్నారు. గ్రామీణ విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి రూ.84 కోట్లతో అవసరమైన పనులు చేయిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణకు రూ.8 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం వసతి గృహాల మరమ్మతు పనులకు రూ.17 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ ద్వారా ప్రభుత్వ బడుల్లో అదనపు గదుల నిర్మాణం, మరమ్మతు పనులకు మరో రూ.13 కోట్లు మంజూరయ్యాయని ఆయన వివరించారు. ముఖ్యంగా గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణం పనులను ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపివేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భవన నిర్మాణాలకు రూ.12 కోట్లు మంజూరు చేయించామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల లబ్ధిదారులకు వివిధ రూపా లలో రూ.30 కోట్లు మంజూరు చేశామన్నారు. వైకాపా ప్రభుత్వం ఆపివేసిన డ్రిప్ సబ్సిడీని తిరిగి ప్రారంభించి రూ.40 కోట్ల విలువైన డ్రిప్ పరికరాలను రైతులకు పంపిణీ చేసినట్లు వివరించారు. ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు సోలార్ విద్యుత్తు పరికరాల ఏర్పాటు కోసం రూ.27 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. రైతులకు విత్తు నుండి విక్రయం వరకు అన్ని దశలోనూ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. బహిరంగ మార్కెట్లో పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించని సందర్భంలో ప్రభుత్వమే కనీస మద్దతు ధరపై ధాన్యం, జొన్న, కంది మొదలగు పంట ఉత్పత్తులను కొనుగోలుచేసి రూ. 60కోట్లు రైతు ఖాతాల్లో జమా చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే సంక్షేమానికి సమ ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్ రూ.మూడు వేల నుండి రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలు, బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో రూ.16.65 కోట్ల విలువైన ఉచిత రవాణా సౌకర్యం కల్పించామన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్ల చొప్పున మంజూరు చేశామన్నారు. తల్లికి వందనం ద్వారా చదువుకుంటున్న పిల్లలకు రూ.18 కోట్లు ఆర్థిక చేయూత ఇవ్వడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద ఇప్పటి వరకు సుమారు రూ.120 కోట్లు పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాయదుర్గం నియోజకవర్గానికిఇన్నినిధులు మంజూరయ్యాయన్నారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. నేరస్థులను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించబోనన్నారు. రాజకీయ కక్షలు, కార్పన్యాలకురాయదుర్గంనియోజకవర్గంలో తావు లేదన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎవరి పనులు వారు స్వేచ్ఛగా చేసుకునేలా అందరికీ అవకాశం కల్పించామన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ తమ కుటుంబాలతో సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జీవించాలన్నదే తన ఉద్దేశమన్నారు. ఆ దేవుడు తనకిచ్చిన శక్తి మేరకు రాబోయే మూడేళ్లు నియోజకవర్గ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజల అవసరాలు తీరుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు, దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు.

# నిరంతరం మానిటర్ చేయాలి

### నగరంలోని సాయి నగర్ మూడవ క్రాస్‌లో ఉన్న కెనరా బ్యాంక్ వద్ద నీట్ పునఃపరీక్ష పత్రాల నిల్వ కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 21 మనంన్యూస్ :** నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ , నీట్ )ఫర్ అండర్ గ్రాడ్యుయేషన్ (యుజి) -2026 పునః పరీక్ష ఆదివారం మధ్యాహ్నం జరుగనున్న నేపథ్యం లో నేటి ఉదయం అనంతపురం నగరంలోని సాయి నగర్ మూడవ క్రాస్ లో ఉన్న కెనరా బ్యాంక్ వద్ద నీట్ పునఃపరీక్ష పత్రాల నిల్వకేంద్రం నుండి ప్రశ్న పత్రాలను కట్టుదిట్టమైన భద్రత నడుమ సంబంధిత కేంద్రాల చీఫ్ సూపరిం టెండెంట్లు, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలు, కెనరా బ్యాంకు అధికారుల సమక్షంలో పారదర్శకంగా ప్రభుత్వ వాహనాల్లో అనంతపురము సంబంధించిన 7 కేంద్రాలవి తరలించడం జరిగింది. అలాగే గుత్తి పరిధిలోని రెండు కేంద్రాలకు కూడా గుత్తి కెనరా బ్యాంకు పరీక్ష పత్రాల కస్టోడియన్.నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ , నీట్ )ఫర్ అండర్ గ్రాడ్యుయేషన్ (యుజి) -2026 పునఃపరీక్ష ఈరోజు ఆది వారం మధ్యాహ్నం జరుగనున్న నేపథ్యంలో నిరంతరం మానిటర్ చేయడం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశం చారు. ఆదివారం ఉదయం అనంతపురం నగరంలోని సాయినగర్ మూడవ క్రాస్ లో ఉన్న కెనరా బ్యాంక్ వద్ద నీట్ పునఃపరీక్ష పత్రాల నిల్వ కేంద్ర ంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు మధ్యాహ్నంనీట్పునఃపరీక్షను ఎలాంటి లోటుపాట్లు లేకుండాపటిష్టమైన బందోబస్తుమధ్యపకడ్బందీగానిర్వహించేందుకుఅన్నిరకాలచర్యలు తీసుకోవాలనిఆదేశించారు.ఏమైనాసమస్యలు ఉన్నానోడల్ అధి. కారిడిఆర్ఓని సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమ ంలో డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రాశాంతత కోసం యోగా

- యోగా ఉపాసకులతో కలసి ఆసనాలు వేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు
- ఉదయాన్నే సూర్య భగవానుడిని నమస్కరించి యోగా ప్రారంభిస్తాం



**కళ్యాణదుర్గం జూన్ 21 మనం న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోగాకు ప్రాముఖ్యత కల్పిస్తూ ప్రతి ఒక్కరు ఆచరించి మానసిక ప్రశాంతతతో వ్యాదుల నుంచి బయటపడి సంపూర్ణ ఆరోగ్యం సాధించుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజావేదిక నందు పట్టణంలోని పురప్రముఖులు, యోగా ఉపాసకులు, టీడీపీ నాయకులు, విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, ఆర్డీఓ వసంత్ బాబు కంబదూరు తహసీల్దార్ బాలకిషన్, మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ భార్గవ్ పోలీసు సిబ్బంది పాల్గొని ఆసనాలు వేయడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ఏడు పదులు దాటిన వయసులో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం 18 గంటల పాటు పనిచేస్తున్నారు అంటే ఆయన ప్రతి రోజు పాటించే యోగా ఆసనాలే కారణం..ప్రతి నిత్యం ఎంత పని ఉన్నా ఏమాత్రం అలసిపోకుండా పనిచేస్తున్నారు అంటే మనం అందరం అర్థం చేసుకుని ప్రతి రోజు ఒక గంట సేపు యోగాకు సమయం కేటాయించి మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత పొందాలని అన్నారు..మన ప్రాంతానికి యోగా అనేది చాలా అవసరం అని, అలాగే రాళ్లనంతపురం గ్రామంలో పాఠశాల తనిఖీ చేయడానికి వెళితే అక్కడి విద్యార్థులు తమకు యోగా మ్యాట్లు కావాలని అడిగారు అంటే వారికి ఈ వయసులోనే అలాంటి ఆలోచన రావడం నిజంగా గొప్ప విషయం..నేడు ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు అంటే అది మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దక్కుతుందన్నారు.. అలాగే కళ్యాణదుర్గం పట్టణంలో యోగా చేసేందుకు నగరవనంలోనే ఏర్పాటు చేసే అవకాశాన్ని జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులతో మాట్లాడి అందరికి అందుబాటులో ఉండేలా చూస్తామని తెలిపారు..అనంతరం యోగా గురువులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సన్మానించి వారికి జ్ఞాపికను బహూకరించారు..

# సాటి వ్యక్తిని అపదలో అదుకొన్నపుడే మానవ జీవితానికి సార్ధకత

- సమాజ సేవకుడు, యర్రగుంట,వాసి, జయన్న
- జయన్న సేవలు అమెఘంని ప్రశంసించిన మారెప్ప

**కుందుర్పి జూన్ 21, మనం న్యూస్ :** సమాజంలో ఆపదలో ఏవ్యక్తి అయిన బాధ పడుతున్నప్పుడు, ఆవ్యక్తిని ఆదుకున్నప్పుడే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని యర్లగుంట వాసి,సమాజ సేవకుడు, టి,జయన్న పేర్కొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని సెట్టూరు మండల పరిధిలో బొచ్చుపల్లి గ్రామానికి చెందిన మారెప్ప అనే వ్యక్తి కొన్ని రోజులు పాటు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకుని, ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ విషయంను వెంటనే తెలుసుకున్న గుంతకల్ యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ, డైరెక్టర్ ,టి,జయన్న బొచ్చుపల్లి గ్రామంను



ఆదివారం సందర్శించి మారెప్పను పరామర్శించారు. అనారోగ్య బాధ్యతునికి నెలకు సరిపడే కిరాణా సరుకులు, ఒక వెయ్యి రూపాయలు నగదు ఆర్థిక సాయంను అందించి తన ఉదార స్వబాన్ని చాటుకున్నారు. జయన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ. త్వరగా నీవు కోలుకోవాలని, నీవు అధైర్య పడుకుందా ధైర్యంగా ఉండాలని, ఇంకా ఏమైనా అవసరమైతే నా శక్తి కొలది సహాయం చేయడానికి నేనుఏప్పుడు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. సామాజిక సేవలో వున్న ఆత్మ సంతృప్తి మరెక్కడ లేదని సామాజిక సేవకుడు జయన్న పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తిని అండగా నిలిచి ధైర్యం భరోసా కల్పించి మానవత్వం కల మానవ మూర్తి జయన్నకు మారెప్ప రెండు చేతులను జోడించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జయన్న ఆపదలో ఉన్న పేదలకు చేరవేస్తున్న సేవలు అమోఘంని బొచ్చుపల్లి మారెప్ప ప్రశంసించారు.